ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 20, జూన్ 2024 16 పేజీలు


# పాపం పండింది



2వ పేజీలో...

గొర్రెల దొంగలపై ఇడి విచారణ

తక్షణం నివేదికలు పంపాలని కలెక్టర్ ఆదేశం

ఆమేరకు నోటీస్ జారీ చేసిన పశువైద్య జెడి

సత్తుపల్లి-ప్రభాతవార్త

కోటాను కోట్ల ప్రజాధనాన్ని గొర్రెల స్కీం మాటున కాజేసిన దొంగల పాపం పండబోతున్నది. ఒకటా రెండా ఏకంగా సత్తుపల్లి నియోజకవర్గానికి నాటి శాసనసభ్యులు



కొద్ది రోజుల్లోనే జర్నలిస్టులకు

# ఇళ్ల స్థలాలు

హెల్త్ కార్డులతో సహా డిమాండ్లన్నీ పరిష్కరిస్తాం

టియూడబ్ల్యూజే రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

జర్నలిస్టులు వృత్తి నైపుణ్యాన్ని పెంచుకోవాలి

మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి



2వ పేజీలో...

ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:

జర్నలిస్టులకు కొద్దిరోజుల్లోనే ఇళ్ల స్థలాలు ఇస్తామని రాష్ట్ర రెవిన్యూ హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనవాసరెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం ఖమ్మంలోని ఉషాహరి కన్వెన్షన్‌లోని అమర్‌నాథ్ ప్రాంగణంలో జరుగుతున్న టియూడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర మూడో మహాసభలను మంత్రి ప్రారంభించి ప్రసంగించారు. రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత పదేళ్లుగా జర్నలిస్టుల భావ ప్రకటన చేయడానికి కూడా ఎంత ఇబ్బందిపడ్డారో అందరికి తెలుసునని అన్నారు.



# దగాకోర్ ధాన్యం కొనుగోళ్లు

- రూ.5లక్షల సరుకు నిలిపివేసి వేధిస్తున్నారు
- జిల్లా యంత్రాంగం మొత్తం పగబట్టింది
- అవినీతి సీఈఓ మీద విచారణ జరిపించాలి
- ఓ రైతు ఆవేదన
- ఆ ఆరోపణలు అవాస్తవమంటున్న విజయ్‌బాబు
- అశ్వారావుపేటలో అట్టుడుకుతున్న వివాదం

అశ్వారావుపేట-ప్రభాతవార్త

అశ్వారావుపేట సొసైటీ సీఈఓ మానేపల్లి విజయ్‌బాబు..తన ధాన్యాన్ని కొనకుండా ఆపేసి వేధిస్తున్నాడని పట్టణ రైతు ప్రముఖులు చిన్నంశెట్టి.రామకృష్ణ తీవ్ర ఆరోపణలు చేశారు. దాదాపు 300 క్వింటాళ్ళ సరుకు నెలరోజులుగా నాశనమవుతున్నా రకరకాల కారణాలు సాకుగా పెట్టి తనకు నరకం చూపిస్తున్నాడని, ఓపక్క వర్షాలు మొదలైన స్థితిలో గరిష్ఠంగా రూ.5లక్షలకు పైగా నష్టం వాటిల్లే ప్రమాదమున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. పోయిన మే నెల 20 వతేదీన ధాన్యం కొనుగోలు ప్రక్రియ మొదలవ్వగా, ఆరోజున తన సరుకుని పక్కనపెట్టి "తూర్పారబెట్టమని" అన్నారని, తానాపని చేశాక కూడా అవస్థలు పెడుతున్నారని రామకృష్ణ ఆరోపించారు. ఈ నెల జూన్1 న టోకెన్ ఇచ్చి కాటా వేయకుండా "మీసరుకు బాగోలేదు..నాణ్యత లేదు.. మళ్ళీ తూర్పారపెట్టండి" అంటూ కిరికిరి పెట్టడం మొదలెట్టారని, ఈ క్రమంలో సివిల్‌సప్లయిస్ వారు కొత్తగూడెం నుంచి టెక్నిషియన్‌ని రప్పించి, ఏవేవే పరీక్షలుచేసి నాటకాలాడుతూ,ఇబ్బంది

2వ పేజీలో...

అధికారులు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ జితేష్ వీ.పాటిల్



2 లో..




# కొద్ది రోజుల్లోనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ముందుగా ఖమ్మంనగరంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపునకు ఒక జీవో ముందుగా ఇచ్చారని, ఆ జీవో అమలుకు ఇంకొంత పని ఉన్నప్పటికి దానిని పరిష్కరించి కొద్ది రోజుల్లోనే ఇళ్ల స్థలాలు ఇస్తామని అన్నారు. ముందుగా ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామన్నారు. జివో ప్రకారం స్థలం కొంత తక్కువగా ఉన్నందున వేరే చోట ఆ స్థలాన్ని కేటాయించే విషయంలో జిల్లా కలెక్టర్‌తో తాను మాట్లాడి సాధ్యమైనంత త్వరగా స్థలాలు కేటాయించాలని ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. అక్రిడేషన్, హెల్త్‌కార్డులు వంటి జర్నలిస్టుల డిమాండ్లు సమంజసమైనవని, గొంతెమ్మ కోర్కెలు కావని ఆయన అన్నారు. అక్రిడేషన్ల రెన్యువల్ మరో మూడు నెలల వరకు చేయాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు.

**– జర్నలిస్టులు వృత్తినైపుణ్యం పెంచుకోవాలి**
**– కె.శ్రీనివాసరెడ్డి**

వర్కింగ్ జర్నలిస్టులు వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని మీడియా ఆకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. సమాజంలో ఆ వృత్తి పట్ల గౌరవాన్ని పెంచుకునే బాధ్యత కూడా వర్కింగ్ జర్నలిస్టులపైనే ఉందని ఆయన అన్నారు. మహాసభల్లో ఆయన ప్రసంగిస్తూ గత పదేళ్ల నుండి ఒక సమాచార శాఖ మంత్రి జర్నలిస్టుల వేదికపై కూర్చొవడం ఇదే తొలిసారి అని అన్నారు. గత పదేళ్లుగా జర్నలిస్టులు తమ సమస్యలను చెప్పుకునేందుకు నాటి ముఖ్యమంత్రిని కలిసే అవకాశం లేదని, ఇక సమాచార శాఖ అంతర్థానం అయిపోయిందని ఆయన అన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలనే ఒక మంచి ఉద్దేశమున్న వ్యక్తి సమాచారశాఖ మంత్రి కావడం సంతోషకరమన్నారు. దేశంలో మోడల్ ప్రెస్‌క్లబ్ అనే బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోతున్నారన్నారు. ఆ బిల్లును న్యాయకోవిదులు, ఐఎఎస్ అధికారులు కలిసి రూపొందించారని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. అదే తరహా బిల్లును తెలంగాణ రాష్ట్రంలో అమల్లోకి తేవాలని సూచించారు. గత ప్రభుత్వం ఆకాడమీకి వంద కోట్లు కేటాయించినట్లు తాను ఓ పత్రికల్లో చదివానని, తాను చైర్మన్‌గా వచ్చిన తర్వాత అది నిజం కాదని తేలిందని, ఇలాంటి అవాస్తవపు ప్రకటనలు మానుకోవాలని హితవుపలికారు. జర్నలిస్టు ఉద్యమం రెండు తెలుగు రాష్ట్రల్లో బలంగా ఉందని ఆయన పేర్కొన్నారు. 20ఏళ్ల తర్వాత తనను మళ్లీ మీడియా ఆకాడమీ చైర్మన్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రికి, తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంకా ఈ సభలో ఐజేయు మాజీ అధ్యక్షులు ఎస్ఎన్ సిన్హా మాట్లాడుతూ జర్నలిజం ప్రస్తుతం ప్రమాదంలోఉందని, నిత్యం దాడులతో కాలం గడుస్తోందన్నారు. జర్నలిస్టులపై దాడులను అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు జర్నలిస్టు వ్యవస్థ స్వేచ్ఛగా సాగాలన్నారు. ఇంకా ఈ సభలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ కూరపాటి ప్రదీప్‌కుమార్ అధ్యక్షోపన్యాసం చేశారు. మాజీ ఎమ్మెల్యే గుమ్మడినర్సయ్య, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్ తదితరులు ప్రసంగించారు. ఈ సభలో ఐజేయు సెక్రటరీ జనరల్ బల్లిందర్ సింగ్ జమ్మూ, రాష్ట్ర గిడ్డంగుల నిర్వహణా సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎంఎల్‌సి పోట్ల నాగేశ్వరరావు, ఐజేయు స్టీరింగ్ కమిటి సభ్యులు ఎంఏ మాజీద్, ఐజేయు కార్యదర్శులు వై.నరేందర్‌రెడ్డి, డి.సోమసుందర్, జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరి సత్యనారాయణ, ఆలపాటి సురేష్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాంనారాయణ, ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్, ఇంచార్జ్ ప్రాజెక్టు ఆఫీసర్ జితేష్ వీ.పాటిల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

గోదావరి వరద ముంపునకు గురయ్యే మండలాలు, గ్రామాలను వరదలు తాకిడి ఎంత మేరకు ఉంటుందో అంచనా వేసుకుని సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఇంచార్జ్ ప్రాజెక్టు ఆఫీసర్ జితేష్ వీ.పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం భద్రాచలంలోని గోదావరి వరదలు వచ్చే ప్రదేశాలను ఆయన పరిశీలించారు. ముందుగా విస్తా కాంప్లెక్స్‌లోని వరదలకు సంబంధించిన పంపింగ్ మోటార్లను, వరద ఎక్కువైనప్పుడు గోదావరిలోకి వదిలే కనెక్షన్ సంబంధించిన పరికరాలను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం కూనవరం రోడ్డులో కొత్తగా నిర్మించే కరకట్ట ప్రదేశాలను వరద ముంపునకు గురయ్యేకాలనీలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ .. గోదావరి వరద పెరిగిన కొద్ది సిడబ్ల్యూసీ అధికారులు గంటకు ఒకసారి లెవెల్ చూస్తూ ఉండాలని, వరద పెరిగే కొద్దీ నీటిని ప్రత్యేకమైన మోటార్లు అమర్చి వాటి ద్వారా గోదావరిలోకి నీటిని వదిలివేస్తూ ఉండాలని, అవసరైతే మోటార్లు అదనంగా ఉంచుకోవాలని అన్నారు. గోదావరి వరదలు పెరిగిన కొద్ది జనాలకు ఇబ్బంది లేకుండా చూడాలని, ప్రజలు ఎవరిని గోదావరి కరకట్ట వైపు రాకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఇరిగేషన్ అధికారులు సీడబ్ల్యూసీ అధికారులు ఏ మాత్రం అజాగ్రత్త చేసిన జరగాల్సిన నష్టం జరిగిపోతుందని, అందుకు ముందుగానే ప్రమాదాన్ని పసిగట్టి అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. త్వరలో గిరిజన గ్రామాలు వరద తాకిడికి గురికాకుండా ప్రత్యేక చర్యలతో పాటు శాశ్వత పరిష్కారం చేపట్టాలని, అందుకు ప్రణాళికలు సిద్దం చేయాలని ఆయన అన్నారు. ఇప్పటి నుంచే పునరావాస కేంద్రాలు అవసరమైన చోట ఏర్పాట్లు చేసుకోవాలని, గ్రామాల్లో వరద వచ్చే సూచనలు ఉన్నాయని తెలవగానే ప్రజలు పునరావాస కేంద్రాలకు వెళ్ళే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని, ఏ మాత్రం వరద వచ్చిన వెంటనే ఆ గ్రామాలలోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడానికి నిర్థిష్టమైన ప్రణాళికలు సిబంధిత అధికారులు తయారు చేసుకోవాలని అన్నారు. వరద తాకిడికి గురయ్యే గ్రామాల ప్రజలకు పశువులకు ప్రాణనష్టం జరగకుండా చూడాలని అన్నారు. అలాగే వర్షాలు పడినప్పుడు నీరు డ్రైనేజీలలో నిల్వ ఉండకుండా త్వరగా బయటకు వెళ్ళిపోయే విధంగా గ్రామపంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని, ఏ మాత్రం డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోతే నీరు నిలిచిపోయి ఇండ్లలోకి నీరు వచ్చే అవకాశం ఉందని ఆ దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ పరితోష్ పంకజ్, ఆర్డీవో దామోదర్‌రావు, ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్, డీఈ వెంకటేవ్వరరావు, డీపీవో సుధీర్, తహసిల్దార్ శ్రీనివాసరావు, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు, ఇతర శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# దగాకోర్ ధాన్యం కొనుగోళ్లు

**(మొదటి పేజీ తరువాయి..)**

పెడుతున్నారని ఆయన ఆరోపించారు. రంగు మారిందంటూ రాగాలు తీస్తున్నారు తప్ప, ఈ టెక్నిషియన్ తేల్చిన సాంకేతిక అంశాలేమిటో, అందులోని నిజాలేమిటో సగటు పౌరుడిగా తాను తెలుసుకోవాల్సిన అవసరం లేదా అని నిలదీశారు. అందుకనే తాను ఆ నివేదిక అడిగితే నాటకాలు చేస్తున్నారని, ఈ రిపోర్ట్ మీకు ఇవ్వాల్సిన అవసరం లేదని మొండిగా, నియంతృత్వ ధోరణిలో సమాధానం చెబుతున్నారని రామకృష్ణ దుయ్యబట్టారు. ఆ నివేదికలో ఏముందో తెలిస్తేనే కదా, తన సరుకు నాణ్యమైందా కాదా రుజువయ్యేదని ప్రశ్నిస్తున్నారు. సీఈఓ విజయ్‌బాబు అవినీతిపరుడని, రైతులనుంచి పెద్దమొత్తంలో కమీషన్లు వసూలు చేస్తాడని, గత ఏడాది మే నెల రబి సీజన్‌లో 724 బస్తాల కట్టుబడి చేయగా, అందులోనుంచి 24 బస్తాలు అడ్డగోలుగా కటింగ్‌పెట్టి తనను నష్టపరిచాడని, ఇదేంటని అడిగితే ఏవేవే సాకులు చెబుతున్నాడన్నారు. అలానే పోయిన సారి సొసైటీ తరఫున 40లారీలు కొనుగోలు చేయగా, ఈసారి కేవలం 4 మాత్రమే వీళ్ళు సేకరించారని, విజయ్‌బాబు అవినీతి నియంతృత్వ పోకడల మూలంగా రైతులెవ్వరూ వీళ్ళకి సరుకు ఇవ్వడానికి ఇష్టపడట్లేదని, మిల్లర్లు ఎంటరయి రైతులనుంచి పెద్దఎత్తున ధాన్యాన్ని సేకరించుకుపోయారని రామకృష్ణ ఆరోపించారు. బస్తాలు కుట్టే పురికొస లో కూడా తినేస్తున్నాడని, ఇలాంటి విషయాలెన్నో త్వరలో బయటపెడతానని, ఇవన్నీ తాను అడుగుతున్నాననే దుగ్ధతో తనపై ఇలా కక్షకట్టారని, ముఖ్యమంత్రి ఆదేశాలకు విర్ధుద్ధంగా సీఈఓ తనను వేధిస్తున్నారని అన్నారు. ఇంతకీ నాసరుకు కొంటారా కొనరా తేల్చాలని లేకపోతే రైతాంగమంతా ఉద్యమానికి సిద్ధమవుతుందని ఆయన హెచ్చరించారు.

**ఎలాంటి లేఖ ఇవ్వవద్దని జెసి చెప్పారు : సీఈఓ విజయ్‌బాబు**

ఈ ఆరోపణలను సీఈఓ విజయ్‌బాబు తీవ్రంగా ఖండించారు. తనద్వారా వెళ్ళే ధాన్యాన్ని తీసుకోబోయే మిల్లర్లు నాణ్యత విషయంలో కరాకండిగా ఉంటారని, కాగా చెన్నూరి రామకృష్ణ ఒకసారి తూర్పారబట్టినప్పటికీ, అది చాలలేదన్నారు. దీంతో జిల్లానుంచి శాంపిలింగ్ తీయడానికి టెక్నిషియన్లు వచ్చారని, వాతావరణ ప్రభావంతో ఇలాంటి ఇబ్బందులు వస్తాయని, రీ శాంపిలింగ్ కూడా అయిందన్నారు. ఇంత జరిగినా మళ్ళీ తూర్పుపోత తప్పదని, కానీ ఆ రైతు అందుకు ఇష్టపడట్లేదన్నారు. ఇది చేయకపోతే ఈధాన్యాన్ని కొనుగోలు చేయడం సాధ్యపడదని తేల్చిచెప్పారు. శాంపిలింగ్ నివేదికలో ఏముందో తనను సర్టిపై చేయమని అడుగుతున్నారని, కానీ అందుకు తనకు ఆ అధికారం లేదన్నారు. పైగా జాయింట్‌కలెక్టర్ వద్ద తానీ విషయాన్ని ప్రస్తావించగా, అవసరం లేదు నువ్వు ఎలాంటి లెటర్ ఇవ్వవద్దని ఆయన సూచించినట్లు విజయ్‌బాబు స్పష్టం చేశారు. అంతేకాకుండా ఇందులో నాల్గుడిపార్ట్‌మెంట్ల ప్రమేయం ఉంటుందని, తాను టెక్నిషియన్‌ని కాదనే విషయాన్ని గ్రహించాలన్నారు. ఈ అంశంలో వ్యవసాయశాఖ ఎఓ గానీ, ఎఈఓ గానీ ఎలాంటి సహకారం అందించడం లేదని, ఉన్నవాస్తవానికి వాళ్ళు కూడా మద్దతుగా నిలబడాలా వద్దా అని విజయ్‌బాబు ఆవేదన వక్తం చేశారు. అవినీతి ఆరోపణలు పూర్తి అవాస్తవాలని తాను ఎవరిదగ్గర కమీషన్లు తీసుకున్నానో చెప్పాలన్నారు. ఇది సాంకేతికంగా ఎదురైన అవరోధమే తప్ప, ఇందులో కక్ష సాధింపు ఏముందని వివరించారు. ఇప్పటికైనా సంయమనంతో మరోమారు సరుకుని తూర్పారపట్టకపోతే పరిస్థితి మరింత ముదిరిపోతుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ పనిచేయకపోతే తానేమీ చేయలేనని ఆయన తేల్చిచెప్పారు.

# పాపం పండింది

**(మొదటి పేజీ తరువాయి..)**

సండ్ర వెంకటవీరయ్య, 3503 యూనిట్ల మంజూరు తెచ్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ఇది అత్యధికం. సత్తుపల్లిమండలానికి 391, వేంసూరు 800, పెనుబల్లి 1241, తల్లాడ 397, కల్లూరు 674 యూనిట్లు పట్టుకొచ్చి నూటికి నూరుశాతం గ్రౌండింగ్ చేయడం విశేషం. కాగా ఇందులో భారీ ఎత్తున దోపిడీ జరిగినట్లు కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతుండటం, పైగా రాష్ట్రస్థాయిలోనే రూ.700కోట్లకు పైగా మింగేశారంటూ ఆరోపణలు తీవ్రతరమైన క్రమంలో, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణకు స్వీకరించడం గమనార్హం. ఇక సత్తుపల్లి విషయానికి వస్తే రూ.30కోట్లకు పైగా ప్రభుత్వ డబ్బుని కాజేసినట్లు ఆరోపణలు వస్తుండగా, సమగ్ర విచారణానంతరం మాత్రమే ఆ అంకె ధృవపడుతుంది. అది వేరే విషయం. ఇకపోతే ప్రస్తుతం ఏ గ్రామంలోనూ యూనిట్లు లేకపోవడంతో అవినీతి జరిగిందనే అనుమానాలకు ఆరోపణలకు బలం చేకూరుతున్నది. ఎక్కడో ఒకటో ఆరో కూడా లేకుండా అసలు ఆనవాళ్ళే అదృశ్యమైపోవడం విశేషం. నిజానికి బహిరంగ గ్రామ సభలో 19 ఏళ్ల వయసు పైబడ్డ వారిని ఈ గొర్రెల స్కీంకి ఎంపిక చేయాల్సి ఉండగా, ఇందులోనూ కనీస నిబంధన పాటించలేదు. ఆ తరువాతి దశలన్నీ అక్రమాలే. ఆంధ్రలోని అన్నవరం, తుని ప్రాంతాల్లో గొర్రెల యూనిట్లు కొనుగోలు చేయాల్సి ఉండగా, నేరుగా ఆ వర్తకులైతే కమీషన్లు ఇవ్వరనే కారణంగా, అమ్మకం దారుణ్ణికూడా ఇక్కడి వారినే సృష్టించి, ఎపి బ్యాంకుల్లో వారి అక్కౌంట్లు పుట్టించి, నేరుగా తెలంగాణా ఖజానానుంచి డబ్బుని ఈ దొంగ గొర్రెల అమ్మకం దారు ఖాతాకి బదిలీ చేసి, ఆపై డ్రాచేసుకుని కోట్లు తినేసిన ఉదంతం సత్తుపల్లిని ఒక ఊపుఊపింది. నాటి సర్కార్ మంచి మనసుతో ఏదో పేద గొల్లకురుమలకు ఉపాధి దొరుకుతుందని ఆశించి రూ.30కోట్లకు పైగా గ్రాంటుని ఈ ఒక్క సత్తుపల్లికే ఇస్తే, ఈ దొంగలు చేసిందేంటి. గుడిని గుడిలో లింగాన్నీ నిలువునా మింగేశారు. ఇందులో పశువైద్యుల పాత్రే ఎక్కువ కనిపిస్తున్నదనే ఆరోపణలున్నాయి. అంతదాకా ఎందుకు అసలామాటకొస్తే దోపిడీకి వీళ్లే పథక రచన చేసినట్లు కనిపిస్తున్నదనే అపప్రదని మూటకట్టుకున్నారు. వీళ్ళలో వీళ్ళకే ఈ విషయంలో మనస్పర్ధలు వచ్చాయి. ఫలానా వైద్యాధికారి ఈ డబ్బుతో ఇల్లు, కారు, సమకూర్చుకున్నదని మరొకరు అంటుంటే లేదు లేదు ఇలా ఆరోపించేవాడే దొంగ అంటూ మరొక పశువైద్యుడు పరస్పర ఆరోపణలు చేసుకోవడం పరిస్థితి ఎంత ఛండాలంగా ఉన్నదో తెలుస్తున్నది. ముఖ్యంగా పెనుబల్లి మండలం ఈ అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా ఉన్నది. అన్ని మండలాల కన్నా ఇక్కడే అత్యధికంగా 1241 యూనిట్లు వచ్చాయి. దీంతో పెద్దఎత్తున దొంగలంతా కలిసి గడ్డిని మేసేసినట్లు తెలుస్తున్నది. ఇందులో నాటి స్థానిక పార్టీ ప్రబుధ్ధులు కూడా వాటాలు పంచుకున్నట్లు ఆరోపణలున్నాయి. కొందరు పత్రికలవారిని కూడా పశువైద్యులు రంగంలోకి దింపి, వార్తలు రాకుండా చూడాలనే తెంపరితనానికి కూడా ఒడిగట్టడం విశేషం. ఈ క్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగడంతో దొంగల వెన్నులో వణకు మొదలైంది.

కొన్ని పత్రికలు ఈ విషయాన్ని ప్రముఖంగా ప్రజలముందుంచుతున్న క్రమంలోను, మరోపక్క రాష్ట్రస్థాయిలో పెద్దఎత్తున రగడ కొనసాగుతున్న దృష్ట్యాను, ఖమ్మం జిల్లా కలెక్టర్ దీనిపై తీవ్రంగా స్పందించి, తక్షణం తనకు దీనిపై నివేదిక ఇవ్వాలని వెటర్నరీ జాయింట్ డైరెక్టర్ నారాయణని ఆదేశించారు. ఈసందర్భంగా ఆయన ప్రభాతవార్తతో ప్రత్యేకంగా మాట్లాడారు. కలెక్టర్ ఆర్డర్‌మేరకు తాను సంబంధిత బాధ్యులకు నోటీస్ జారీ చేశానని, పక్షం రోజుల్లో తనకు నివేదిక అందించాలని ఆదేశించానని అన్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ అక్రమని ధృవపడితే కఠినచర్యలు తప్పవని ఆయన అన్నారు.

# ఘనంగా శ్రీ షిర్డీ సాయిబాబా మందిర 14వ వార్షికోత్సవ వేడుకలు

## ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే డా. రాఘమయి





*సత్తుపల్లి, జూన్ 19, ప్రభాతవార్త:* సత్తుపల్లి పట్టణ శివారులోగల జలగంవెంగళరావు పార్కు ఎదురుగా వేంచేసియున్న శ్రీ షిర్డీ సాయి బాబా సేవ మందిర్ ట్రస్టు ఆ ధ్వర్యంలో 14వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 5 గంటలకు కాగడ హారతి, బాబాకు అభిషేకాలు, అఖండ దీపారాధన, భక్తుల గోత్ర నామాలు, అస్టోత్తర తీర్థ ప్రసాదాలతో ఆలయ అర్చకులు సతీష్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో బాబాకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్న హారతి, సాయంత్రం సంధ్యా హారతి, రాత్రి పల్లకి ఉత్సవంతో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్‌లు హాజరు కాగా, శ్రీ సాయిబాబా సేవా మందిర్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు గుడిమెట్ల గాంధీ, మొరిశెట్టి సాంబశివరావు (శివ), 2023-2024 అధ్యక్ష, కార్యదర్శులు దొడ్డా శంకర్‌రావు, దోసపాటి రాజా, అడపా సాయి కృష్ణ ప్రసాద్ తదితరులు వారికి స్వాగతం పలికారు. స్వామి సన్నిధిలో వారు ఆలయ అధ్యక్షులు సతీష్ కుమార్ శర్మ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్‌లు మందిర కమిటీవారు సాయిబాబా కమిటీవారు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చుట్టు పక్కల గ్రామాలకు చెందిన సత్తుపల్లి, కాకర్లపల్లి, రాజీవ్‌నగర్, కొత్తూరు, ఎన్టీ ఆర్ నగర్, గౌరిగూడెం తదితర గ్రామాల నుండి వేలాది మంది భక్తులు హాజరై బాబావారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ప్రాంగణంలో షామియానాలు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి వెంట ఎంపిపి దొడ్డా హైమావతి, పార్టీ నాయకులు చల్లగుండ్ల నర్సింహారావు, గాదె చెన్నారావు, దొడ్డా శ్రీనివాసరావు, కౌన్సిలర్ కంటె నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద ఎక్స్‌లెన్స్ సెంటర్ పరిశీలించిన ఎమ్మెల్యే





*సత్తుపల్లి, జూన్ 19, ప్రభాతవార్త:* సత్తుపల్లి పట్టణ శివారులోని జేవీఆర్ పార్కు ఎదురుగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో రూ. 25 లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న వివేకానంద ఎక్స్‌లెన్స్ సెంటర్‌ను ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ బుధవారం

పరిశీలించారు. ఈ ఎక్స్‌లెన్స్ సెంటర్ వల్ల వివిధ రకాల విజ్ఞాన దాయకమైన పుస్తకాలతో పాటు పలు రకాల టెక్నికల్ ఫర్నీచర్‌లు, విజ్ఞానాన్ని పెంపొందించే విధంగా యువకులకు ఉపయోగపడేందుకు గత ప్రభుత్వ హయాంలో టియు.ఎఫ్ఐడిసి రూ. 25 లక్షల నిధులచే ఈ కేంద్రాన్ని నిర్మిస్తున్నారు. భవన నిర్మాణం పూర్తి కావొచ్చింది కానీ చేయాల్సిన పనులైన డోర్లు, కిటికీలు, విద్యుత్ కనెక్షన్, కలర్స్ తదితర రంగులన్నీ త్వరగా పూర్తి చేయాలని సంబంధిత మున్సిపల్ కమిషనర్ రవిబాబు, ఏఈ సురేష్‌లకు ఎమ్మెల్యే రాఘమయి సూచించారు.

**జేవీఆర్ పార్కును పరిశీలించిన ఎమ్మెల్యే :** సత్తుపల్లి పట్టణ శివారులోని జలగం వెంగళరావు పార్కును ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ బుధవారం పరిశీలించారు. ఈ పార్కు గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సుందరంగా తీర్చి దిద్దారని, పదేళ్ల నుండి ఈ పార్కును గత ప్రభుత్వం పట్టించుకన్న దాఖలాల్లేక పోవడం వల్ల చెత్తా చెదారంతో అందవికారంగా ఉందని ఎమ్మెల్యే డా. రాఘమయి అన్నారు. అప్పుడు గత కాంగ్రెస్ హయాంలో చేసిన పనులు తప్ప బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ పార్కును పట్టించుకోలేదని, అందుకే అంద వికారంగా ఉందని ఆమె అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో రాబోయే రోజుల్లో ఈ పార్కును

ఆహ్లాద కరమైన వాతావరణంలో సుందరంగా తీర్చి దిద్ది ప్రజలకు ఉపయోగ పడే విధంగా తయారు చేస్తామని ఈ సందర్బంగా ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా. మట్టా దయానంద్,

మున్సిపల్ కమిషనర్ రవి బాబు, ఏఈ సురేష్, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నర్సింహారావు, గాదె చెన్నారావు, దొడ్డా శ్రీనివాసరావు, పింగలి శామ్యుల్, కమల్ పాషా, కౌన్సిలర్ కంటె నాగలక్ష్మీ ప్రైవేటు విద్యా సంస్థల నిర్వాహకులు లింగారెడ్డి, నాయుడు వెంకటేశ్వరరావు, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

*సత్తుపల్లి, జూన్ 19, ప్రభాతవార్త:* ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్‌ల ఆధ్వర్యంలో

కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో దేశ ప్రజలు పార్టీని ఆదరించి కాంగ్రెస్ పార్టీ . పెద్ద ఎత్తున ఎ ంపి స్థానాలను అందించారని ఈ సందర్భంగా ఆమె అన్నారు. కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్రంలో, దేశంలో పేద ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందుతాయని ఆమె అన్నారు. రాహుల్



గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంచార్జి వడ్లమూడి సురేష్, మండల పార్టీ అధ్యక్షుడు శివ వేణు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు చల్లగుండ్ల నర్సింహారావు, గాదె చెన్నారావు, దొడ్డా శ్రీనివాసరావు, పింగలి శామ్యుల్, కమల్‌పాషా, కౌన్సిలర్‌లు కంటె నాగలక్ష్మీ, మందపాటి పద్మావతి జ్యోతి, నియోజకవర్గంలోని ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

..........

## నేరాలు-దారుణాలు

### చెల్లని చెక్కు కేసులో సంవత్సరం జైలుశిక్ష

*ఖమ్మం లీగల్, జూన్ 19, ప్రభాతవార్త:* ఖమ్మం పట్టణం పాండురంగాపురంకు చెందిన చెల్లని చెక్కు కేసులో నిందితుడైన షేక్ యాకుబ్‌పాషా(35)కు సంవత్సరం శిక్షతో పాటు ఫిర్యాదికి లక్ష యాభైవేల రూపాయలను ఫిర్యాదికి చెల్లించాలని ఖమ్మం రెండవ అదనపు ప్రథమ శ్రేణి కోర్టు న్యాయాదికారి ఎపూరి బిందుప్రియ బుధవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఖమ్మంపట్టణ పాండురంగాపురంకు చెందిన ఫిర్యాది కాటిరెడ్డి రామిరెడ్డి వద్ద నిందితుడు తన కుటుంబ అవసరాల నిమిత్తం మే10, 2012న లక్ష యాభై వేల రూపాయలను అప్పుగా తీసుకొని అదే రోజు ప్రాంసరినోటు వ్రాయించి ఇచ్చాడు. ఫిర్యాది తన రుణంను తిరిగి చెల్లించమని ఒత్తిడి చేయగా నిందితుడి మే 29,2013 నాడు యాక్సస్ బ్యాంకు చెక్కును జారి చేశాడు. అట్టి చెక్కును ఫిర్యాది తన బ్యాంక్ ఖాతాలో జమ చేయగా, నిందితుని ఖాతాలో సరిపడ నగదు లేకపోవడంతో తిరస్కరణకు గురైఅయింది. ఫిర్యాది తన న్యాయవాది ద్వారా లీగల్ నోటీస్ జారి చేసి కోర్టులో నిందితునిపై ప్రైవేటు కేసు దాఖలు చేసినారు. అట్టి కేసును విచారించిన న్యాయాదికారి నిందితునిపై నేరం రుజువుకావడంతో పై విధంగా శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

### నేడు వేంసూరులో నులిపురుగుల మాత్రలు పంపిణీ



*వేంసూరు, జూన్ 19, ప్రభాతవార్త:* వేంసూరు మండల పరిధిలోగల వేంసూరు గ్రామ జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో నులిపురుగుల నివారణ దినోవత్సవ సందర్భంగా బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన సిహెచ్‌వో వెంకట నారాయణ మాట్లాడుతూ పిల్లలకు 19 సంవత్సరాల వయస్సు వరకు ఆల్‌బెండజోన్ మాత్రలను మింగించడం తప్పని సరి సూచించారు. పిల్లలకు సమస్యగా ఉండే నులిపురుగుల వ్యాధిని నిర్మూలించాలని అన్నారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో ఈ నులిపురుగుల మాత్రలను పిల్లలకు వేయడం జరుగుతుందని అన్నారు. నేడు నిర్వహించే ఈ నులిపురుగుల దినోత్సవాన్ని పిల్లలు సధ్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే వ్యక్తి గత శుభ్రతతో పాటు ఆహారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పిల్లలకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్ట్ నాగరాజు, స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### కౌలు బకాయిలు చెల్లించండి -



*అన్నపురెడ్డిపల్లి, జూన్ 19, ప్రభాతవార్త* ఆలయ భూములను సాగుచేసుకునే రైతులు కౌలు బకాయిలు పూర్తిగా చెల్లించి ఆలయఅభివృద్ధికి సహకరిం చాలని దేవాదాయ, ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ సులోచన కోరారు. బుధవారంమండల కేంద్రంలోని శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామివారి దేవాలయంలో కౌలు రైతులతో సమావేశం నిర్వహించారు. ఆలయ హక్కు భుక్తములలో ఉన్న భూములలోని రైతుల వివరాలు, వారి బకాయిల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ బకాయిలు పూర్తిగా చెల్లించి భూములు సాగుచేసుకోవాలని, బకాయిల చెల్లింపు విషయంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. రైతులకు సమస్యలేమైనా ఉంటే లిఖిత పూర్వకముగా తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజినల్ ఇన్స్పెక్టర్ భేలోసింగ్, ఈఓ నర్సింహారావు, మేనేజర్ పివి రమణ, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.




## వరదలపై అప్రమత్తంగా ఉండాలి

**-తరుచూ ముంపుకు గురవుతున్న పర్ణశాల విద్యుత్‌సబ్‌స్టేషన్‌ను తరలించండి**

**-దుమ్ముగూడెంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



వర్షాకాలంలో వచ్చే గోదావరి వరదలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ అధికారులకు సూచించారు. బుధవారం దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పర్ణశాలలో ఉన్న 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ తరుచూ వరద ముంపుకు గురవుతుందని, దీంతో వరదల సమయంలో ఆ చుట్టుపక్కల గ్రామల ప్రజలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆయన దృష్టికి తీసుకుని వెళ్ళారు. దానికి సంబంధించిన కలెక్టర్ విద్యుత్ సబ్‌స్టేషన్ సురక్షితమైన ప్రాంతానికి తరలించే ఏర్పాటు చేయాలని, అందుకు సంబంధించిన భూమిని సేకరించి పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. చిన్నబండిరేవు గ్రామసమీపంలో ఎకరాం ప్రభుత్వ భూమి ఉందని కలెక్టర్ దృష్టికి స్థానిక ఎమ్మార్వో చంద్రశేఖర్ తీసుకుని వెళ్ళారు. విద్యుత్ నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు తెలిపారు. అనంతరం పర్ణశాల గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ అపరిశుభ్రంగా ఉండడంతో నిత్యం శుభ్రపరచాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ సిబ్బందిపై ఆధారపడకుండా పాఠశాల సిబ్బంది శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలని ఎంఈవోను ఆదేశించారు. దుమ్ముగూడెం మండలంలోని వరదల సమయంలో ముంపుకు గురయ్యే ప్రాంతాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు, సీఐ బీ.అశోక్, ఎస్సై కేశవరావు, ఎంఈవో సున్నం సమ్మయ్య, ఎంపీవో ముత్యాలరావు వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కే.రేగుబల్లి ఆశ్రమ పాఠశాలలో రక్తహీనత పరీక్షలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ము గూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న కే.రేగుబల్లి 1 ఆశ్రమ పాఠశా లలో దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పులా ్లరెడ్డి ఆధ్వర్యంలో సికిల్‌సెల్ అనీమియా (రక్తహీనత) పరీక్షలు విద్యార్థినిలకు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎంపీపీ రేసులక్ష్మి మాట్లాడుతూ .. విద్యార్థులు విద్యలో రాణించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆమె తెలిపారు. బడిబాటలో భాగంగా విద్యార్థులకు ఎంపీపీ రేసులక్ష్మి, డా.పుల్లారెడ్డి చేతులమీదుగా పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు, బెట్‌షీట్లు, కార్పెట్స్, టవల్స్‌ను అందించారు. జీసీడీవో బీ.మంగతాయారు, కే.రేగుబల్లి 1 హెచ్.ఎం బీ.నాగమణి, పలువురు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సికిల్‌సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

**-సరైన సమయానికి వైద్యం తీసుకుంటే నయం అవుతుంది**

**-గర్భిణీ స్త్రీల పట్ల ఆరోగ్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి**

**-ఎమ్మెల్యే డా.తెల్లం, జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్**

భద్రాచలం, ప్రభాతవార్త :

సికిల్‌సెల్ అనీమియా ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీ గిరిజన గూడెంలలోని గిరిజన పిల్లలకు ఎక్కువగా వారసత్వంగా సంక్రమిస్తుందని వ్యాధి లక్షణాలు సక్రమించిన పిల్లల నుంచి పెద్దల వరకు త్వరగా గుర్తించి సరైన వైద్య చికిత్సలు తీసుకుంటే వెంటనే నయమైపోతుందని భద్రాచలం శాసనసభ్యులు డా.తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం ప్రపంచ సికిల్‌సెల్ అనీమియా దినోత్సవం సందర్భంగా ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన జిల్లా కలెక్టర్, ఇతర శాఖల అధికారుల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ .. సికిల్‌సెల్ అనీమియా వ్యాధి ప్రాణాంతకమైనది కాదని, ఈ వ్యాధి జన్యుపరంగా కాకుండా తల్లిదండ్రుల నుంచి సక్రమిస్తుందని, ముఖ్యంగా మన శరీరంలో ఎర్ర రక్తకణాలు 120 రోజులకు నశించి తిరిగి కొత్త రక్తకణాలు వస్తుంటాయని అన్నారు. అనంతరం వ్యాధి లక్షణాలను వివరించారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ముందుగా సికిల్‌సెల్ అనీమియా టెస్టింగులు చేయించుకోవాలని, పొరపాటున వ్యాధి లక్షణాలు కనిపిస్తే సరైన వైద్యం తీసుకుంటే పుట్టే బిడ్డ ఆరోగ్యవంతులుగా పుడతారని అన్నారు. ఆదివాసీ గిరిజన గ్రామాలలో ఈ వ్యాధి గురించి ఎక్కువగా గిరిజనులకు అవగాహన కల్పించి తప్పనిసరి సికిల్‌సెల్ అనీమియా టెస్టింగులు చేయించుకునే విధంగా వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. భారత ప్రభుత్వం



గిరిజన మంత్రిత్వ వ్యవహారాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రదానమంత్రి గిరిజన సంక్షేమం కొరకు ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం వచ్చే పది రోజులు వరకు అన్ని పీహెచ్‌సీలలో, సబ్ సెంటర్లలో, అంగన్‌వాడీ సెంటర్లలో, పాఠశాలల్లో ముఖ్యమైన కూడళ్ళలో సికిల్‌సెల్ అనిమియా టెస్టింగ్‌లు నిర్వహిస్తారని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా టెస్టింగులు చేయించుకుని వ్యాధి లక్షణాలు ఉంటే సరైన చికిత్సలు తీసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ మాట్లాడుతూ .. ఆదివాసీ గిరిజన గ్రామాలలోని గిరిజన పిల్లల కొరకు ఈ యొక్క కార్యక్రమం ప్రత్యేకంగా రూపొందించబడిందని, జూలై 2023 నుంచి ఈ కార్యక్రమం ప్రారంబించడం జరిగిందని 2047 సంవత్సరం నాటికి ట్రైబల్ ఏరియాలోని గిరిజనులకు ఎటువంటి వ్యాధులు శోకకుండా ముఖ్యంగా సికిల్‌సెల్ అనీమియా వ్యాధిని పారద్రోలడానికి ఈ మహత్తర కార్యాన్ని చేపట్టడం జరిగిందని, అదేవిధంగా 17 రాష్ట్రాల్లో ప్రభావితం అయిన ఈ వ్యాధిని నామరూపం లేకుండా చేయడానికి ముఖ్యంగా 0 నుంచి ఆయన 40 సంవత్సరాలు లోపు ప్రజలకు ముఖ్యంగా గిరిజనులకు స్క్రీనింగ్ టెస్టులు చేయించాలని అన్నారు. ఆదివాసీ, గిరిజన గూడెంలలో మంచినీరు సరిగా లభ్యంకాని గ్రామాల వారికి తప్పకుండా ఈ వ్యాధి సంక్రమిస్తుందని, అటువంటి చోట తప్పనిసరిగా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా క్యాంపులు నిర్వహించి ప్రతి ఒక్కరికి స్కానింగ్ టెస్టులు నిర్వహించాలని అన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో, ఈఎంఆర్ఎస్, గురుకుల పాఠశాలల్లో, జిల్లా పరిషత్ పాఠశాలల్లో, అంగన్‌వాడీ స్కూల్‌లలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు తప్పనిసరిగా మీ తల్లిదండ్రులకు మీ చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు అవగాహన కలిగించి సికిల్‌సెల్ అనిమియా టెస్టులు చేయించుకునే విధంగా చూడాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ తరుపున 2700 టెస్టింగ్ కిట్లు సరఫరా చేశామని, రోజుకు 25 మంది చొప్పున అన్ని చోట్ల టెస్టింగ్‌లు నిర్వహించి అందరికి చికిత్సలు అందిస్తారని, ఈ యొక్క కార్యక్రమంలో 15 రోజులలో పూర్తి చేయడానికి సంకల్పించామని, కావున అధికారులు, అనధికారులు విద్యార్థిని, విద్యార్థులు అందరూ వైద్యశాఖ సిబ్బందికి సహాకారం అందించి సికిల్‌సెల్ అనీమియా వ్యాధి దరిచేరకుండా చూడాలని ఆయన అన్నారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ ట్రైకార్ జీఎం శంకర్రావు మాట్లాడుతూ .. సికిల్‌సెల్ వ్యాధి అనేది హిమోగ్లోబిన్ చేసే రుగ్మతల యొక్క సమూహమని, హిమోగ్లోబిన్ శరీరంలోని వివిధ కణాలకు ఆక్సిజన్ సరఫరా చేయడంలో బాధ్యత వహిస్తుందని, వ్యాధి లక్షణాలను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం సికిల్‌సెల్ అనీమియా టెస్టింగ్‌లు చేయించుకున్న గర్భిణీ మహిళలకు కార్డులు అందించారు. ఈస ందర్భంగా సికిల్‌షెల్ అనిమియా బ్రోచర్‌లను, పాంప్లెట్‌లను, టెస్టింగ్‌కు సంబంధించిన మెడికల్ క్యాంపును పరిశీలించారు. సికిల్‌సెల్ అనిమియా లక్షణాలు ఏ విదంగా ప్రజలకు సోకుతుందనే అంశాల గురించి కళాజాత ద్వారా విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్‌రాజ్, ఆర్డీవో దామోదర్‌రావు, డీఎం అండ్ హెచ్‌వో శిరీష, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ఎండీఎంహెచ్‌వో భాస్కర్, ఏసీఎంవో రమణయ్య, ఏపీవో పవర్ మునీర్‌పాషా, డీటీఆర్‌వైఎఫ్ఆర్ శ్రీనివాస్, ఎస్‌వో సురేష్‌బాబు, ఇతర శాఖల అధికారులు, వైద్యసిబ్బంది, వీడి కళాశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలకు మెనో ప్రకారం పౌష్టికాహారం అందజేయాలి

**-బాలికోన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**-బాలికలతో కలిసి భోజనం చేసిన కలెక్టర్**

భద్రాచలం, ప్రభాతవార్త :



గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలకు మెనో ప్రకారం



పుష్టికరమైన ఆహారం అందించి వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఇంచార్జ్ ప్రాజెక్టు ఆఫీసర్ జితేష్ వీ.పాటిల్ అన్నారు. బుధవారం భద్రాచలంలోని గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థులతో కలిసి ఆయన బోజనం చేసి మెనూ ప్రకారం ప్రతి రోజు భోజనం పెడుతున్నది లేనిది విద్యార్థులను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ .. వేసవి సెలవులకు ఇండ్లకు వెళ్ళి తిరిగి పాఠశాలల్లో చేరిన విద్యార్థినిల పట్ల ప్రధానోపాధ్యాయులు, వార్డెన్‌లు వారి యొక్క ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని, వాతావరణం, స్థలం మార్పు వలన పిల్లల యొక్క ఆరోగ్యంలో మార్పులు సంబవిస్తాయని గమనిస్తూ చేయించాలని అన్నారు. పాఠశాలల్లో ముఖ్యంగా విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా టాయిలెట్, మంచినీరు, బాత్రూమ్స్, కరెంటు, ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్‌లు, తప్పనిసరిగా ఉండాలని అన్నారు. వర్షాకాలం నడుతస్తున్నందున పిల్లలు రాత్రిపూట బయటకు రాకుండా చూడాలని, విషపూరితమైన క్రిమి, కీటకాలు, పాములు, తేళ్ళు సంచరిస్తూ ఉంటాయని సంబంధిత సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ఆయన సిబ్బందికి సూచించారు. ప్రస్తుతం పాఠశాల నిర్వహణ తీరు చాలా బాగుందని, ఇదే విధంగా ప్రతి రోజు పిల్లలకు మెనో ప్రకారం భోజనం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్‌రావు, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసీఎంవో రమణయ్య, ఏటీడీవో నరసింహారావు, పాఠశాల హెచ్.ఎం.సుభద్ర, తహసిల్దార్ శ్రీనివాస్, ఈవో జీపీ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

*మధిరరూరల్, జూన్ 19, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం మధిరలోని ఆపార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణగుప్తా కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్వేషపు మార్కెట్లో ప్రేమ దుకాణం అంటూ జోడోయాత్ర మొదలుపెట్టి కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేయడం, కాంగ్రెస్ పార్టీ ఉవ్వెత్తున దూసుకొని రావడంలో రాహుల్‌గాంధీ పాత్ర ఎనలేనిదన్నారు. జోడోయాత్ర 2.0మొదలు పెట్టి ఉత్తర భారతదేశం నుంచి మధ్య భారతదేశం వరకు యూపీ, రాజస్థాన్, హర్యాఆ, పంజాబ్ లాంటి రాష్ట్రాల్లో బీజేపీకి చుక్కలు చూపించిన రాహుల్‌గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండెం లలిత, కాంగ్రెస్ నాయకులు దారా బాలరాజు, తూమాటి నవీన్‌రెడ్డి, అద్దంకి రవికుమార్, దుంపా వెంకటేశ్వర్‌రెడ్డి, మునుగోటి





వెంకటేశ్వరరావు, షేక్.జాకీర్‌హుస్సేన్, బాణావత్ వెంకటరమణనాయక్, కర్నాటి రామారావు, పాటిబండ్ల సత్యంబాబు, పారుపల్లి విజయ్‌కుమార్, నిడమానూరి వంశీకృష్ణ, బొమ్మకంటి హరిబాబు, ముచ్వా వెంకయ్యబాబు, బాలునాయక్, అయిలూరి సత్యనారాయణరెడ్డి, పత్తేపురపు సంగయ్య, చెరుకూరి నాగార్జున, తన్నీరు రామకృష్ణ, షేక్.జహంగీర్, షేక్.బాజీ, బిట్రా ఉద్దండయ్య, బొల్లెద్దు రాజేంద్ర, తలుపుల వెంకటేశ్వర్లు, కోట నాగరాజు, కోట డేవిడ్, మోదుగు బాబు, మైలవరపు చక్రీ, ఆదిమూలం శ్రీనివాసరావు, బండారి నర్సింహారావు, మాగం ప్రసాద్, సిద్దంశెట్టి సందీప్, ఆవుల కిరణ్, షేక్.గౌస్, ఎండీ.రహీం, మైలవరపు లక్ష్మీ, బాహాటం వనజ, రమ పాల్గొన్నారు.

గాంధీభవన్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు, భావిభారత ప్రధాని రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ గాంధీభవన్‌లో జరిగిన వేడుకల్లో మధిర మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మునిసిపల్ కౌన్సిలర్ మల్లాది వాసు, గుండెమెడ బాలాజీ పాల్గొన్నారు.

## ప్రజల తరుపున పోరాడండి

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

వరదలు, త్రాగునీటి సరఫరా సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లి నగరాభివృద్ధికి ప్రభుత్వం అదనపు నిధులు మంజూరి అయ్యేలా ప్రజల తరుపున పోరాడాలని మాజీ చీఫ్‌విప్ బిఆర్‌ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. బుధవారం బాలసముద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్లతో బుధవారం రోజున సమావేశం జరిగింది. ˇ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, చల్లా ధర్మారెడ్డి, డిప్యూటి మేయర్ రిజ్వానా మసూద్ మాట్లాడుతూ వరదలు, త్రాగునీటి సరఫరా సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లండి, నగరాభివృద్ధికి ప్రభుత్వం అదనపు నిధులు మంజూరి చేసేలా ఒత్తిడి చేయాలని నేడు బిఆర్‌ఎస్ పార్టీ ప్రజల పక్షమేనని, ప్రజల తరుపున పోరాడుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన పనులు సకాలంలో పూర్తయ్యేలా ఒత్తిడి తీసుకురావాలన్నారు. నాలా, డ్రైనేజీ, పూడికతీతలు, పారిశుద్ధ్య నిర్వహణపై సమగ్ర చర్చ జరిగేలా చూడాలని, డివిజన్లో అత్యవసర పనులకు నిధులు కేటాయించేలా డిమాండన చేయాలని బడ్జెట్ కూర్పుపై విస్తృతంగా చర్చించాలని దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మారుపల్లి రవి, ఇండ్ల నాగేశ్వరరావు, బస్వరాజు శిరీష, రాజు, అశోక్, యాదవ్, మనీషా, శివకుమార్, బాబు, మనోహర్, సువర్ణ, సురేష్, దివ్యరాణి, రాజు, నాయక్, రవి,నాయక్, మధుసూధన్, కిరణ్, నర్సింగరావు, కుమారస్వామి, లోహిత రాజు, రాధికారెడ్డి, సుధాకర్‌రెడ్డి, స్వరూపారాణి, రెడ్డి, పద్మ, రంజిత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ పరీక్షను వాయిదా వేయాలి -డీఎస్సీ సన్నద్ధతకు మూడునెల్ల గడువు ఇవ్వాలి

*ప్రభాతవార్త- సుబేదారి:*

ఇటేవల జరిగిన టెట్ పరీక్షలో ఉత్తర్ణులై డీఎస్సీకి అర్హత సాధించిన అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూడు నెలల ప్రిపరేషన్ గడువు ఇవ్వాలని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు కామగోని శ్రావణ్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నెలలో టీచర్ ఎలిజిబిలిటి టెస్ట్ నోటిఫికేషన్ విడుదల కాగా అభ్యరల్థులు పూర్తి సమయం దాని ప్రిపరేషన్‌కే కేటాయించాలని, జులైలో నిర్వహించే డీఎస్సీ పరీక్ష సిలబస్‌ను చదింఎందుకు వారికి సమయం లేదన్నారు. డీఎస్సీలో టెట్ మార్కులకు వెయిటేజీ ఉన్నది కావున వారు టెట్ పరీక్షకు పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యారు. అలాగే డీఎస్సీ టెట్ సిలబస్‌లు వేర్వేరుగా ఉన్న అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ అభ్యరుథలకు న్యాయం జరిగేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఇన్ని రోజులు టెట్ పరీక్షకు సన్నద్ధమైన విద్యార్థులు ఈ స్వల్ప కాలంలో డీఎస్సీ సిలబస్‌ను పూర్తి చేయలేరని దీంతో వారిపై ఒత్తిడి పెరిగి ఉద్యోగ అవకాశాన్ని కోల్పోవడంతో పాటు మానసిక ఆత్మ విశ్వాసాన్ని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఈ అంశాలన్నింటిని ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని డీఎస్సీ నిర్వహణ తేదిలను జులై 17 నుంచి కాకుండా అక్టోబర్‌లో నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. డీఎస్సీ అభ్యర్థులను ఒత్తిడికి గురి చేయకుండా మానవతా దృక్పథంతో ప్రభుత్వం నిర్ణయం తీసు కోవాలని, అదేవిధంగా ఈ మధ్య కాలంలో బదిలీలు, పదోన్న తలలో ఖాళీ అయిన పోస్టులను ప్రస్తు తం నోటిఫికేషన్‌కు కలిపి మొత్తం 25వేల మెగా డిఎస్సీ ప్రకటించి మరో 3 నెలల తర్వాత పరీక్ష నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నులిపురుగుల నిర్మూలన దినోత్సవ అవగాహన ర్యాలీ



*మధిరరూరల్, జూన్ 19, ప్రభాతవార్త:*

మాటూరుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హెచ్.వీరబాబు ఆధ్వర్యంలో బుధవారం నులిపురుగుల నిర్మూలన దినోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి వీరబాబు మాట్లాడుతూ మాటూరుపేట పీహెచ్‌సీ పరిధిలో అంగన్‌వాడీ సెంటర్లు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం 19సంవత్సరాల్లోపు పిల్లలందరికి నులిపురుగుల నిర్మూలన మాత్రలు వేయడటం జరుగుతుందన్నారు. పిల్లల్లో వచ్చే నులిపురుగుల నిర్మూలన కోసం ఆల్బెండజోల్ 400ఎంజీ మాత్రలను భోజనం తర్వాత మింగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది శరత్‌బాబు, సుభాషిణి, భాస్కర్‌రావు, మరియరాణి, రజిని, శ్రీనివాస్, పుతిలిబాయ్ పాల్గొన్నారు.

## నాసిరకం జామాయిల్ మొక్కలను పంపిణీ చేసిన ఐటీసీ అధికారులపై చర్యలు తీసుకోవాలి

## ఐటీసీ ఉద్యోగిని నిలదీసిన రైతులు

*మధిరరూరల్, జూన్ 19, ప్రభాతవార్త:*



మధిర మండల పరిధిలోని మల్లారం గ్రామంలో రైతులకు నకిలీ జామాయిల్ మొక్కలు ఇచ్చిన ఐటీసీ కంపెనీ ఉద్యోగి చంద్రయ్యను రైతులు నిలదీశారు. కంపెనీ వారు వచ్చి తమకు నష్టపరిహారాన్ని ఇచ్చేంతవరకు ఐటీసీ ఉద్యోగిని పంపించేది లేదంటూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏలూరి నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ మందడపు ఉపేంద్ర, టీడీపీ,బీఆర్ఎస్, సీపీఎం నాయకులు చావా నరేష్, కొంగర రంగారావు, కొంగర కృష్ణారావులు మాట్లాడుతూ గ్రామానికి చెందిన పదిమంది రైతులు సుమారు 40ఎకరాలకుపైగా పొలాల్లో ఐటీసీ సరఫరా చేసిన జామాయిల్ మొక్కలను వేశారని తెలిపారు. ప్రస్తుతం పొలాల్లో సాగుచేసిన జామాయిల్ మొక్కల కర్రలు విరిగిపోయాయని ఫొటోలు తీసి ఐటీసీ అధికారులకు పంపించినా పట్టించుకున్న దాఖలాలు లేవని ఆరోపించారు. నాణ్యత లేని జామాయిల్ మొక్కలు సరఫరా చేయటం వల్లనే రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. నాణ్యత లేని మొక్కలు సరఫరా చేసిన ఐటీసీ అధికారులపై చర్యలు తీసుకొని రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతుల పక్షాన ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## గిరిజన సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు



*బోనకల్, జూన్ 19, ప్రభాతవార్త*

రావినూతల బడే తండాలో గిరిజన సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజనుద్దేశించి నాయకులు మాట్లాడుతూ గిరిజన మహిళలపై దాడులు జరుగుతున్నాయని పాలకులు పట్టి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. హైదరాబాద్‌లో గిరిజన యువతిపై అత్యాచారం చేసిన వారిని వెంటనే శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. గిరిజన యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఖమ్మం జిల్లా కేంద్రంలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలని, ఎస్టీ బ్యాక్‌ల్యాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ సైదులు, బానోతు స్వామి, ధరవాత్ నరేష్, ధరవాత్ బుజ్జి, బానోతు మంగ, ధరావత్ సునీత, గుగులోత్ లక్ష్మి, గుగులోత్ కళ్యాణి, గుగులోత్ హంసలి తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందిన రాణి

*మధిరరూరల్, జూన్ 19, ప్రభాతవార్త:*



మధిర మండల పరిధిలోని సిరిపురం ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఎస్‌జీటీగా పనిచేస్తున్న జీబీఎంఎస్.రాణికి స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి లభించింది. గతంలో రాణి జాలిముడి, ఇల్లూరు, సిరిపురం ప్రాథమిక పాఠశాలల్లో పనిచేసిన ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డులను పొందారు. ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతులు కల్పించిన క్రమంలో జీబీఎంఎస్ రాణి స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందారు. దీంతో రాణి దెందుకూరు జడ్పీఉన్నత పాఠశాలలో సోషల్ టీచర్‌గా బుధవారం బాధ్యతలు స్వీకరించారు.

## పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు అభినందనలు



*మధిరరూరల్, జూన్ 19, ప్రభాతవార్త:*

ఉపాధ్యాయులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఉపాధ్యాయ పదోన్నతులు అనేక ప్రతిబంధకాలను అధిగమించి కార్యరూపం దాల్చడం హర్షించదగిన పరిణామమని పీఆర్టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఆర్.బ్రహ్మారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర మండలంలో 43మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు పొందటం పట్ల అభినందనీయమన్నారు. మధిర మండలం నుంచి 43మంది ఉపాధ్యాయులకు వివిధ సబ్జెక్టుల్లో పదోన్నతి లభించిందని వారికి బుధవారం మధిర ఎంఆర్‌సీ భవన్‌లో ఎంఈవో వై.ప్రభాకర్ రిలీవింగ్, జాయినింగ్ ఆర్డర్స్ అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్‌వీ.రవికుమార్, జి.కిరణ్‌కుమార్, షేక్.మదార్, కొమ్ము శ్రీనివాసరావు, పిల్లి నర్సింహారావు, ఎండీ.జమీర్ పాల్గొన్నారు.

## సికిలి సెల్ అనీమియా పై అవగాహన అలవర్చుకోవాలి



**కామేపల్లి, జూన్ 19 ప్రభాతవార్త:**
నేషనల్ సికిల్ సెల్ అనీమియా ఎలిమినేషన్ మిషన్ పై ప్రతి ఒక్కరు అవగాహన అలవర్చుకోవాలని డాక్టర్ నెల్లూరి చందన కోరారు.కామేపల్లిరైతు వేదికలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సికిలి సెల్ అనీమియా అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని అవగాహన కల్పించి చైతన్య పరిచారు. రక్తహీనతకు లోను కావద్దని కోరారు.ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని,క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని అన్నారు.నీటిని పుష్కలంగా తాగాలని, ఎమోగ్లోబిన్‌కు మేలు చేసే పండ్లను తీసుకోవాలని అన్నారు.ఫోలిక్ యాసిడ్ సప్లిమెంట్లను తీసుకోవాలన్నారు.పొగ త్రాగవద్దని, తీవ్రమైన వేడి చల్లని ఉష్ణోగ్రతలలో బయటకు వెళ్ళవద్దన్నారు. తరచూ వైద్య ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు.జీవనశైలిలో మార్పులు,స్వీయ రక్షణ తప్పనిసరి అన్నారు.తొలుత గ్రామపుర వీధుల్లో ప్లకార్డులు, బ్యానర్లు చేతబట్టి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో సుధారాణి, హెచ్‌ఈవో బి.దూప్‌సింగ్, హెల్త్ అసిస్టెంట్ గోవింద తిరుమలయ్య, ఏఎన్ఎం ఉషారాణి, డిప్యూటీ తహాశీల్దార్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అజ్మీరా రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్



**ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త19:**
ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను తక్షణమే చెల్లించాలని ఇఫ్టూ అనుబంధ గ్రామపంచాయతీ కార్మికుల సంఘంనాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్బంగ ఎంపీడీఓ,ఎంపీఓలకు వినతి పత్రాలను అందజేశారు.అనంతరం జరిగినస సమావేశంలో సారంగపాణిప పాల్గొని మాట్లాడుతూ,కార్మికులకు వేతనాలురాక ఇబ్బందులు ఎదురుకుంటున్నరన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోనేన పంచాయతీ కార్మికులకు న్యాయం జరుగుదన్ని ఆశిస్తున్నట్లు ఆశాభావం వ్యక్తంచేశారు. తక్షణమే పెండిగ్‌లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు వెంకన్న, నాగేశ్వరరావు,ప్రసాద్, మల్లికార్జునరావు, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, బిచ్చు,యశోదా, నర్సింహరావు,దుర్గా తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## భద్రతపై అప్రెంటీస్ కార్మికులకు అవగాహన



**ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త19:**
సింగరేణి పనిచేస్తున్న కార్మికులకు,అప్రెంటీస్ కార్మికులకు భద్ర,ఫైర్ సేఫ్టీ,సీపీఆర్ వంటి అంశాల పైన జేకే ఓసీలో అవగాహన సదస్సు,శిక్షణకార్యక్రమాసన్ని నిర్వహించారు.ఏనియా జీఎం జాన్ ఆనంద్ ఆదేశాల మేరకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక సీఆర్ క్లబ్ నందు నిర్వహించారు.విరికి కొత్తగూడెం రెస్క్యూ బృందం చే ఇల్లందు ఎంవీటిసీ మేనేజర్ మహేష్ అధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు.ఇదిఇలా ఉండగా పని ప్రాంతంలో కార్మికులుఅదికారులు ఏలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచించారు.యాంత్ర పరికరాల పనిగంటలను పెంచుతు నాణ్యమైన ప్రమాద రహిత బొగ్గు ఉప్పతి లక్ష్యాలను సాదించాలన్నారు.ఇందుకు కార్మికుల,అధికారుల,యూనియన్ నాయకులు సమిష్టిగా పనిచేయాల్సి అవసరం ఉందన్నారు.ఈ కారయక్రమంలో గని మేనేజర్ శివప్రసాద్,అనంతరాములు,మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీ,ఇఫ్టూ,టైల్స్ సంఘం నుంచి రాంసింగ్ బహిష్కరణ



**ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త19:**
కార్మిక వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతు,యునియన్‌కు సంబందించిన లెక్కలు చెప్పకుండా గత నాలుగేళ్ళుగా సమాధానం దాటవేస్తున్న బానోత్‌రాంసింగ్‌ను పార్టీ నుంచి పార్టీ అనుబంధ సంఘాలను నుంచి బహిష్కరిస్తున్నట్లు టైల్స్ వర్కర్స్ యునియన్ జాయతీ అధ్యక్షుడు మరికుర్తి ఏసు తెలిపారు.బుధవారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో టైల్స్ వర్కర్స్ సమస్యలు,వేతనాలు,వారి హక్కులు,చట్టబద్దమైన హక్కుల సాధన కోసం అనాడు ముక్తార్‌పాష ఈ సంఘానినన స్థాపిస్తే అయన మరణఅనంతరం ఈ టైల్స్ సంఘన్ని తన జేబు సంఘంగంగ మార్చుకున్నడన్నారు.దీన్ని గుర్తించా తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ సమూవవేశంలో జేసీతారామయ్య,వీరభద్రం,శేషూ,రాసుద్దీన్,శ్రీనివాస్,నాగేశ్వరరావు,ఏసుబాబు,రాజు,సూరిబాబు తదితరు పాల్గొన్నారు.

## నేడు పండితాపురం పశువుల సంత వేలం

**కామేపల్లి, జూన్ 19 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పంచాయితీ పరిధిలోని పండితాపురం శ్రీ కృష్ణప్రసాద్ పశువుల వారాంతపు సంత బహిరంగ వేలంను గురువారం ఉదయం 11 గంటలకు సంత భవనంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో, పంచాయితీ స్పెషలాఫీసర్ జి.రవీందర్, పంచాయితీ కార్యదర్శి గుగులోత్ నెహ్రూ బుధవారం తెలిపారు.వచ్చే ఏడాది మార్చి 31వరకు కాలపరిమితితో నిర్వహించే వేలంలో పీసా చట్టం ప్రకారం జీపీ పరిధిలోని ఎస్టీలు మాత్రమే అర్హులని పేర్కొన్నారు.రూ.30లక్షల ధరావతు, రూ.5లక్షల సాల్వెన్సీ లేదా డీడీ రూపంలో చెల్లించి వేలంలో పాల్గొనాలని వారు కోరారు.

## నిజామాబాద్ రూట్ డీలక్స్ బస్సులకు పెరిగిన ప్రజాదరణ

**ప్రభాతవార్త-బాలసముద్రం:**
ఇటీవల ఆర్టీసీలో మహాలక్ష్మి పథకం అమలు చేయడంతో నిజామాబాద్ రూట్‌లో ఎక్స్‌ప్రెస్ బస్సులకు రద్దీ పెరిగి బస్సులలో నిలబడే స్థలం కూడా లేకపోవడాన్ని గమనించిన ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ జె.శ్రీలత ప్రయాణికుల సౌకర్యార్థం వరంగల్ 1 డిపో నుండి నిజామాబాద్‌కు ఆరు డీలక్స్ బస్సులను ప్రవేశపెట్టారు.దాని పర్యవసానంగా వరంగల్ నుండి నిజామాబాద్ రూట్ ప్రయాణికులు డీలక్స్ బస్సుల్లో ఎక్కి ప్రయాణం చేయడంతో ఎక్స్‌ప్రెస్ బస్సులలో రద్దీ తగ్గి డీలక్స్ బస్సుల్లో ప్రయాణికులు ప్రయాణించడతో వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.వరంగల్ నుండి నిజామాబాద్ రూట్ ప్రయాణికులు ప్రత్యేక ధన్యావాదాలు తెలియజేయాలంటూ ప్రభాతవార్తకు తెలిపారు.ఈ డీలక్స్ బస్సులకు ప్రజాదరణ పెరిగి అధిక సంఖ్యలో ప్రయాణికులు ప్రయాణిస్తుండడంతో డీలక్స్ బస్సుల ఆదాయం వరంగల్ 1 డిపోకు మరింత పెరిగిందని డిపో మేనేజర్ ప్రభాతవార్తకు తెలియజేశారు.ఈ డీలక్స్ బస్సులు నడిచే సమయాలు ఈ క్రింది విధంగగా ఉన్నాయని డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ప్రతిరోజు వరంగల్ నుండి హనుమకొండ కరీంనగర్ మీదుగా



నిజామాబాద్‌కు నడుస్తాయని వరంగల్ నుండి ఉదయం 5.45, 6.30, 7.15, 7.45, 8.15, 8.45 తిరుగు ప్రయాణంలో నిజామాబాద్ నుండి ఇవే బస్సులు కరీంనగర్ హనుమకొండ మీదుగా వరంగల్‌కు నడుస్తాయని నిజామాబాద్ నుండి మధ్యాహ్నం 01.00, 01.45, 2.30, 3.00, 03.30, 04.00 సమయాలలో నడుస్తాయని డిపో మేనేజర్ తెలియజేశారు.ప్రజలు అందరూ ఆర్టీసీ బస్సులో ప్రయాణించి ఆర్టీసీని ఆదరించాలని అలాగే ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక డీలక్స్ బస్సులను ప్రయాణికులు అధిక సంఖ్యలో ప్రయాణించి ఆదరించాలని డిపో మేనేజర్ వంగల మోహన్ రావు ఒక ప్రకటనలో ప్రజలను కోరారు.అలాగే డీలక్స్ బస్సుల్లో జూన్ 16వ తేదీ నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకు ప్రయాణించే మహిళా ప్రయాణికులకు శుభవార్తగా ప్రతి 15 రోజులకు ఒక్క లక్కీ డ్రా ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ ఓ ప్రకటనలో తెలియజేశారు.16వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఈ డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే మహిళా ప్రయాణికులు తమ టికెట్టుపై పేరు అడ్రస్ సెల్ నెంబర్ రాసి డీలక్స్ బస్సుల్లో వేయవలసిందిగా కోరారు.ఒకటో తారీఖున డ్రా తీసి డ్రాలో వచ్చిన ముగ్గురు మహిళా ప్రయాణికులకు బహుమతులు ఇవ్వబడుతుందని తెలియజేశారు.అలాగే 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రయాణించే మహిళా ప్రయాణికులకు 16వ తేదీన డ్రా తీయబడుతుందని డ్రాలో గెలుపొందిన ముగ్గురు మహిళా ప్రయాణికులకు బహుమతులు ఇవ్వబడుతుందని తెలియజేశారు.ఈ డీలక్స్ బస్సులలో మహిళా ప్రయాణికులు అధిక సంఖ్యలో ప్రయాణించి ప్రతి 15 రోజులకు ఒకసారి తీసే లక్కీ డ్రాలో బహుమతులు గెలుపొందాలని కోరారు.ఇలా జూన్ 16 నుండి సెప్టెంబర్ 30 వరకు 15 రోజులకు లక్కీ డ్రా తీసి ముగ్గురు ప్రయాణికులకు బహుమతులు ఇవ్వబడుతుందని డిపో మేనేజర్ వంగల మోహన్ రావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## కుల జనగణన చేపట్టిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
సామాజిక తరగతులకు సంపదలో చట్టసభల్లో సమాన వాటా తక్కాలంటే తక్షణమే జన గణన చేపట్టి జనాభా కనుగుణంగగా రిజర్వేషన్లు ప్రకటించి స్థానిక ఎన్నికలు నిర్వహించాలని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.వీరస్వామి, బిఎల్ఎఫ్ వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ నర్ర ప్రతాప్ డిమాండ్ చేశారు.బుధవారం బహుజన లెఫ్ట్ ఫ్రంట్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కుల జన గణన,బీసీ రిజర్వేషన్లు,స్థానిక ఎన్నికలు అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం వరంగల్ తూర్పు కన్వీనర్ ఐతం నాగేష్ అధ్యక్షతన వరంగల్‌లోని ఓంకార్ భవన్‌లో జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా ఇచ్చేసిన వారు మాట్లాడుతూ నూటికి 93శాతంగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు చట్టసభలలో సంపదలో సమాన వాటా దక్కకుండా అగ్రవర్ణ కుల పాలకులు,కుట్రలు చేస్తున్నారని ఈ క్రమంలో కుల జనగణన చేపట్టకుండా కుంటి సాకులతో దాటవేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగా రాష్ట్రం ఏర్పడితే సామాజిక న్యాయం దక్కుతుందని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఆశించారని కానీ ఆచరణలో అందుకు విరుద్ధంగా గత పాలకుల పాలన కొనసాగించారని ప్రస్తుతం కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వమైనా ఇచ్చిన హామీ ప్రకారం జనాభా కనుగుణంగా రిజర్వేషన్లు చేపట్టి బీసీలకు న్యాయం చేయాలని ఆ తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని లేకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు.ఈ క్రమంలో రాష్ట్రంలో సామాజిక రాజ్యాధికార సాధనై అన్ని వర్గాలను ఐక్యం చేసి ప్రజా పోరాటాలను నిర్మించేందుకు బిఎల్ఎఫ్ పాటుపడుతుందని తెలిపారు.

## ఆసుపాకలో ఆరోగ్య శిబిరం



అశ్వారావుపేట రూరల్, జూన్ 19 (ప్రభాతవార్త):
మండల పరిధిలోని ఆసుపాక గ్రామంలో మాతాశిశు సంచార విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 8మంది గర్భిణీ స్త్రీలను, 11 మంది సాధారణ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని డాక్టర్ శామిని మాట్లాడుతూ మొదటి సారి గర్భం దాల్చిన వారు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటే సాధారణ ప్రసవం జరుగుతుందన్నారు. అలాగే రక్తపోటు, మధుమోహంతో ఉన్నవారు క్రమం తప్పకుండా మందులు వాడటంతో పాటు సమతుల్య ఆహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది వెంకటలక్ష్మి, రవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అశ్వారావుపేట కాంప్లెక్స్‌లో క్రీడా దినోత్సవం



అశ్వారావుపేట రూరల్, జూన్ 19 (ప్రభాతవార్త):
అశ్వారావుపేట కాంప్లెక్స్ పరిధిలోని పలు పాఠశాలల్లో బుధవారం బడిబాటలో భాగంగా క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో విద్యార్థులకు వాలీబాల్, కబడ్డీ, టెన్నికాయిట్, చదరంగం వంటి ఆటల పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ హెచ్ఎం హరిత క్రీడలను ప్రారంభించారు. మానసిక ఉల్లాసం, శారీరక ధారుఢ్యం కోసం విద్యార్థి దశలో క్రీడలు ఎంతో అవసరమని అందుకే బడిబాట చివరి రోజున ఆటల పాటలు నిర్వహించి విద్యార్థులతో నూతనోత్సాహాన్ని కలిగిస్తున్నామని అన్నారు. కాంప్లెక్స్‌లో బడిబాట క్యాంపెయిన్ ద్వారా 120 అడ్మిషన్లు జరిగినట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ పత్రాలను అందజేసిన జారె

దమ్మపేట, (ప్రభాతవార్త):



అశ్వారావుపేట నియోజకవర్గంలోని 150 సిఎంఆర్ఎఫ్ పత్రాలను సంబంధిత అధికారికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం అందజేశారు. హైదరాబాద్ సెక్రటరియేట్‌లోని సిఎంఆర్ఎఫ్ విభాగంకు వెళ్ళిన జారె అశ్వారావుపేట నియోజకవర్గంలోని ఐదు మండలాలకు సంబంధించి ప్రజలు అనారోగ్యంతో వివిధ హాస్పిటల్స్‌లో చికిత్స పొంది అట్టి బిల్స్‌ను ఎమ్మెల్యే జారెకు అందించారు. అటి పత్రాలను ఎమ్మెల్యే జారె స్వయంగా హైదరాబాద్ వెళ్ళి సంబంధిత అధికారికి అందజేశారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

దమ్మపేట,ఏజెన్సీ,జూన్,19,(ప్రభాతవార్త



;ఏఐసిసి అగ్ర నేత ఎంపి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకుల అధ్వర్యంలో మల్కారం రోడ్డులోని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద బుదవారం ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.నంతరం వారు మాట్లాడుతూ దేశ ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 4000 వేల కిలోమీటర్ల జోడో యాత్ర చేసిన ప్రజలకు భరోసా కల్పించిన నాయకుడని రాబోవు కాలంలో రాహుల్‌ను దేశ ప్రధానిగా చూస్తామన్నారు.ఈకార్యక్రమంలోకె.వి.సత్యనారాయణ,అత్తులూరి వెంకటరామారావు,చినశెట్టి చిటిబాబు,చినశెట్టియుగంధర్,పగడాల రాంబాబు,కక్కిరాల రమేష్.చినశెట్టి సత్యనారాయణ,గోపిశాస్త్రి,పాతినేని శ్రీరామ వెంకటరావు,కందుల వెంకటేశ్వరావు,గట్ల సర్వేశ్వరావు,ధర్మసోతు నరేష్,కృష్ణ,చినబాబు,ప్రసాద్,జెట్టి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంకు నియోజకవర్గ సమస్యలపై వినతి



దమ్మపేట, జూన్ 19 (ప్రభాతవార్త):
అశ్వారావుపేట నియోజవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ రాష్ట్ర ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్ సెక్రటిరియేట్‌లో సిఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్న జారె పలు సమస్యలను ముఖ్యమంత్రికి వివరించారు. అశ్వారావుపేట నియోజకవర్గం గిరిజన నియోజకవర్గం అయినందున తన నియోజకవర్గానికి అధికంగా నిధులు కేటాయించి నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. ఎల్లప్పుడూ ప్రజల మధ్యన ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ వారికి అండగా నిలుస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంటున్నారని ముందు రోజుల్లో కూడా ఇలాగే ప్రజల మధ్యనే ఉండి వారికి అండగా నిలవాలని ఎమ్మెల్యేను ముఖ్యమంత్రి అభినందించారు.

## పేటలో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవరావు కేక్ కట్ చేసి రాహుల్‌గాంధీకి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో కులమతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయాలు చేస్తున్న ప్రభుత్వాలకు పార్టీలకు బుద్ది చెప్పడం కోసం పేద ప్రజల కష్ట సుఖాలు తెలుసుకోవడం కోసం భారత్ జోడో యాత్ర ప్రారంభించి 4వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి దేశ ప్రజలందరిని ఒకేతాటిపై నడిపించిన నాయకుడు రాహుల్‌గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె పాషా, జల్లిపల్లి దేవరాజ్, సత్యవరపు బాలగంగాధర్, మందపాటి వెంకన్నబాబు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కర్మాగారాన్ని సందర్శించిన వ్యవసాయ విద్యార్థులు



అశ్వారావుపేట రూరల్, జూన్ 19 (ప్రభాతవార్త):
స్థానిక వ్యవసాయ కళాశాలకు చెందిన తృతీయ సంవత్సర విద్యార్థులు బుధవారం అప్పారావుపేటలో గల పామాయిల్ కర్మాగారాన్ని క్షేత్ర సందర్శన చేశారు. ఈ క్రమంలో కర్మాగారం పనిచేసే విధానం, అందులో గల యంత్రాల పనితీరును తెలుసుకున్నారు. రాష్ట్రంలో పామాయిల్ ప్రాముఖ్యతను, అశ్వారావుపేట పరిసర ప్రాంతాలలో పామాయిల్ పంట విశిష్టతను రీజనల్ మేనేజర్ ఆకుల బాలకృష్ణ, కర్మాగార మేనేజర్ కల్యాణ్ గౌడ్ వివరించారు. నాలుగు గోడల మధ్య చదివే అంశాలను ఇలా క్షేత్ర సందర్శనలో తెలుసుకోవడం విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుందని కళాశాల అసోసియేట్ డీన్ హేమంత్ కుమార్ అభిప్రాయ పడ్డారు. ఈ సందర్శనలో సేద్య విజ్ఞాన శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎ సాయి కిషోర్, జగదీశ్వర్‌లు ఉన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## ఎర్రన్నపేటలో బుల్లియ్య 28వ వర్ధంతి



దమ్మపేట, జూన్ 19 (ప్రభాతవార్త):
మండల పరిధిలోని ఎర్రన్నపేటలో సిపిఎం పార్టీ నాయకులు అమరజీవి కామ్రేడ్ కణితి బుల్లియ్య 28వ వర్ధంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుల్లియ్య స్మారక స్థూపం వద్ద జిల్లా కమిటి సభ్యులు దొడ్డా లక్ష్మినారాయణ ఎగురవేయగా చిత్రపటానికి మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. భోగ్యం నర్సింహారావు అధ్యక్షతన జరిగిన సభలో సత్తుపల్లి మండల కమిటి సభ్యులు మోరంపూడి వెంకటరావు మాట్లాడుతూ కణితి బుల్లియ్య ఆనాటి పెత్తం దారుల, జమీందారుల ఆగడాలకు వ్యతిరేకంగా పేద ప్రజల తరపున పనిచేశారని అన్నారు. సాయుధ పోరాటంలో సోయం గంగులు అనుచరుడిగా బుల్లియ్య కష్టజీవుల తరపున పనిచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కణితి బుల్లియ్య కుటుంబ సభ్యులు సంధ్య, రాజేశ్వరి, శ్రీవల్లి, లక్ష్మి, కారం పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## సికెల్‌సెల్ అనిమియా వ్యాధిపై అవగాహన




దమ్మపేట, జూన్ 19 (ప్రభాతవార్త):
పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ మణిదీప్ ఆధ్వర్యంలో ట్రైబల్‌వెల్ఫేర్‌లో సికెల్‌సెల్ అనిమియా వ్యాధిపై అవగాహన నిర్వహించారు. సికెల్‌సెల్ అనిమియా వ్యాధి జన్యుపరంగా వచ్చు లోపాల వలన వస్తుందని దీని వలన వ్యాధి గ్రస్తులకు రక్తహీనత ఎక్కువగా ఉంటుందని కనుక 19 సంవత్సరాల లోపు వారు తప్పని సరిగా వైద్య సిబ్బందితో రక్తపరీక్షలు చేయించుకొని మేమిచ్చే సలహాలు, సూచనలు పాటించాలని అన్నారు. అదే విధంగా రేపు జరుగు జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం సందర్భంగా 1ఏడాది నుండి 19ఏళ్ళ వరకూ అందరూ తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు మింగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోయం ప్రసాద్, జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, పిహెచ్‌సి సూపర్‌వైజర్ రామారావు, భద్రమ్మ, ఎఎన్ఎం, ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల బస్సుల ఫిట్‌నెస్‌ను పరిశీలించండి

దమ్మపేట రూరల్ ,జూన్ 19 (ప్రభాతవార్త :
మండలంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల బస్సుల ఫిట్‌నెస్‌లను పరిశీలించాలని విద్యార్థి సంఘం నాయకులు బుధవారం డిమాండ్ చేశారు. స్థానికంగా ఉన్న కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ఎటువంటి అనుమతులు లేకుండా , ఫిట్ నెస్ సర్టిఫికెట్‌లు లేకుండా బస్సులను యదేశ్చగా రోడ్డుపైకి తీసకువస్తున్నారని విద్యార్థి సంఘ నేతలు ఆరోపిస్తున్నారు. అంతుగాకుండా ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసుకునే ముందు పాత బస్సులకే క్రొత్తగా రేపెయింటింగ్ వేయించి, టింకరింగ్ చేయించి మూలన పడ్డ బస్సులను తాజాగా చూపుతూ , విద్యార్థుల ప్రాణాలతో చెగాటమాడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందారు. అసలే భారంగా మారిన పుస్తకాల బరువుతో విద్యార్థులు , తల్లిదండ్రులు సతమత మవుతుంటే దానికి తోడుగా ఫీజుల మోతతో విద్యార్థుల తల్లిదండ్రులు గొల్లుమంటున్నారు. ఏజెన్సీ నియమాల ప్రకారం ప్రైవేట్ విద్యాసంస్థలను నిర్వహిస్తామని ఉన్నత స్థాయి అధికారుల దగ్గర అనుమతులు పొంది అధిక ఫీజులతో తల్లిదండ్రుల నడ్డివిరుస్తున్నారని ఆరోపిస్తున్నారు. పాఠశాలల పనితీరుపై ఇప్పటికైనా విద్యాశాఖాధికారులు, రవాణాశాఖాధికారులు స్పందిస్తారని ప్రజలు కోరుతున్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డితో ఎమ్మెల్యే కూనంనేని భేటి

- నియోజకవర్గ సమస్యలపై సుదీర్ఘ చర్చ
- మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్
- 800 మెగావాట్ల ధర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు అంగీకారం
- అనతికాలంలోనే నియోజకవర్గ ప్రజలకు అందుతున్న కూనంనేని గెలుపు ఫలాలు



**కొత్తగూడెం, జూన్ 19 – ప్రభాతవార్త:** కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. రాష్ట్ర సచివాలయంలో గంటపాటు జరిగిన చర్చలో కొత్తగూడెం నియోజకవర్గానికి సంబంధించిన ప్రధాన సమస్యలను కూనంనేని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. కూనంనేని ప్రతిపాదించిన పలు అంశాలపై సీఎం సానుకూలంగా స్పందిస్తూ స్పష్టమైన హామీని సీఎం ఇచ్చినట్లు ఎమ్మెల్యే చెప్పారు. కొత్తగూడెం, పాల్వంచను కలుపుతూ మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని కూనంనేని ప్రతిపాదించగా సీఎం రేవంత్‌రెడ్డి సుముఖత వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియను త్వరలోనే చేపడతామని సీఎం తెలిపినట్లు కూనంనేని వివరించారు. అదే విధంగా కేటీపీఎస్ తొలగించబడిన ఏబీసీ స్టేషన్ల స్థలంలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పేందుకు సీఎం హామీ ఇచ్చినట్లు తెలిపారు. జిల్లా రైతాంగ సాగునీటి అవసరాలు తీర్చేందుకు సీతారామా ప్రాజెక్టు డిజైన్ మార్చేందుకు సీఎం సుముఖత వ్యక్తం చేశారని అన్నారు. పాల్వంచ, కొత్తగూడెం ప్రాంతాల్లో ప్రజలు ఎదురొక్కంటున్న రెవెన్యూ సమస్యలు పరిష్కరించే చర్యలు తీసుకుంటామని తెలిపారని, ప్రధానంగా పాల్వంచలో 444, 117, 888, 727 తదితర సర్వే నంబర్లలో నెలకొన్న రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని సీఎం హామీ ఇచ్చారని అన్నారు. పాల్వంచ, కొత్తగూడెం బైపాస్‌రోడ్డు నియోజకవర్గంలో ప్రధాన రహదారుల నిర్మానం, ఇతర అభివృదినద పనులకు ప్రాధాన్యత ఇస్తూ నిధులు మంజూరు చేస్తానని సీఎం హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.



## సాంకేతిక వినియోగంతో మెరుగైన పనితీరు : సింగరేణి డైరెక్టర్(పా)

**కొత్తగూడెం సింగరేణి, జూన్19 – ప్రభాతవార్త:** అత్యుత్తమ ఐటీ సేవలను వినియోగిస్తున్న సంస్థగా సింగరేణి జాతీయస్థాయిలో ఆవార్డును అందుకోవడం పట్ల సంస్థ డైరెక్టర్ (పా) అండ్ ఆపరేషన్స్ ఎన్‌వీకే.శ్రీనివాస్ హార్షం వ్యక్తం చేశారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని విస్తృతంగా వినియోగిస్తున్నందుకు కంప్యూటర్ ఎక్స్‌ప్రెస్ అనే సంస్థ ఆవార్డును ప్రకటించిన సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం సింగరేణి ప్రధాన కార్యలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డైరెక్టర్ (పా) ఆవార్డును సాధించిన ఐటీ అండ్ ఈఆర్‌పీ విభాగాలను అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సాంకేతికత వినియోగంతో మెరుగైన పనితీరు సాధ్యపడుతుందన్నారు. సంస్థలో నూతన సాంకేతిక పరిజ్ఞానాల వినియోగంతో కాగితరహిత (పేపర్‌లెస్) సంస్థగా మారాలన్నారు. అన్ని సర్క్యులర్లను ఆన్‌లైన్‌లో పొందుపరిస్తే పనివిధానం సులభతరమవుతుందన్నారు. సాధించిన ఆవార్డును డైరెక్టర్ (పా)కు అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీఎం (ఐటీ) జి.రామ్‌కుమార్‌రావు, ప్రాజెక్టు మేనేజర్(ఈఆర్‌పీ) హంప్రసాద్, డీజీఎం(ఐటీ)హరిశంకర్, మేనేజర్ ఈ.వేణుగోపాలరావు, డీవైపీఎం ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.



## అపోహాలొద్దు... పేదలకు గూడు కల్పించే బాధ్యత సీపీఐదే

- దళారులు, పైరవీకారుల పట్ల లబ్దిదారులు అప్రమత్తంగా ఉండాలి
- డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, ఇండ్ల స్థలాలను సందర్శించిన బృందం

**కొత్తగూడెం టౌన్, జూన్ 19 – ప్రభాతవార్త:** మున్సిపాలిటీ పరిధిలోని పాత కొత్తగూడెంలో పేదలకు కేటాయించిన ఇండ్ల స్థలాలు, డబుల్‌బెడ్‌రూం ఇండ్ల కేటాయింపులో అర్హత పొందిన లబ్దిదారులు అపోహపడొద్దని, పేదలు, అర్హులైన లబ్దిదారులకు పాత కొత్తగూడెంలో కేటాయించిన స్థలాల్లో స్వేచ్ఛగా ఇండ్ల నిర్మాణం చేపట్టకోవచ్చని సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి, మున్సిపల్ కౌన్సిలర్ కంచర్ల జమలయ్య అన్నారు. ఈ మేరకు పాత కొత్తగూడెంలోని పేదలకు కేటాయించిన ఇండ్ల స్థలాలా ప్రాంతాన్ని, డబుల్‌బెడ్‌రూం ఇండ్లను సీపీఐ నాయకులు, కౌన్సిలర్ల బృందం బుధవారం సందర్శించింది. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ... కొందరు దళారులు, పైరవీకారులు లబ్దిదారుల్లో అపోహలు సృష్టించి లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నారని, వీరిపట్ల లబ్దిదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పేదలకు కేటాయించిన ఇండ్ల స్థలాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు స్తానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రయత్నిస్తున్నారని, త్వరలో అందుకు సంబంధించిన పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. ఇండ్ల స్థలం మంజూరు అయిన లబ్దిదారులకు ప్రత్యేక కోటా కింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారని అన్నారు. అసంపూర్తిగా ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇండ్లను పూర్తి చేసే లబ్దిదారులకు అప్పగించేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని, ఇప్పటికే సంబంధిత శాఖ అధికారులు, మంత్రి, ముఖ్యమంత్రితో సంప్రదింపులు జరిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భూక్యా శ్రీనివాస్, మునిగడప పద్మ, ధర్మరాజు, బోయిన విజయ్‌కుమార్, సత్యనారాయణ చారీ, నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, యూసుఫ్, నేరెళ్ల శ్రీనివాస్, రమేష్, గోనె సురేష్, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, రామారావు, గడ్డం ప్రభాకర్, జలీల్, కొత్తూరు రవి పాల్గొన్నారు.

# కొత్తగూడెం రీజియన్‌లో ముగిసిన ఈపీ ఆపరేటర్ డ్రైవింగ్ టెస్టు

- 160 మంది హాజరుకాగా రాత పరీక్షకు 86 మంది ఎంపిక
- ఏరియా జీఎం శాలెంరాజు



**రుద్రంపూర్, జూన్ 19 – ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌లో గత రెండు రోజులుగా జరుగుతున్న కొత్తగూడెం రీజియన్ పరిధిలోని కొత్తగూడెం, మణుగూరు, ఇల్లెందు ఏరియాల్లో పనిచేస్తున్న 166 మంది ఉద్యోగులకు ఈపీ ఆపరేటర్ డ్రైవింగ్ ప్రొఫిషియెన్సీ టెస్టును ఏరియా జీఎం శాలెంరాజు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ ముగింపు కార్యక్రమంలో ఏరియా జీఎం శాలెంరాజు పాల్గొని మాట్లాడుతూ... ఈ రెండు రోజులుగా జరుగుతున్న ఈపీ ఆపరేటర్ డ్రైవింగ్ ప్రొఫిషియెన్సీ టెస్టులో 166 మంది ఉద్యోగులకు గాను 160 మంది ఉద్యోగులు ఈపీ ఆపరేటర్ డ్రైవింగ్ ప్రొఫెషియెన్సీ టెస్టుకు హాజరుకావడం జరిగింది. ఇందులో 18వ తేదీన మంగళవారం నాడు 79 మంది హాజరుకాగా 38 మంది అర్హత సాధించారు. 19వ తేదీన గురువారం జరిగిన టెస్టులో 81 మంది హాజరై 48 మంది అర్హత సాధించారన్నారు. రెండు రోజుల్లో మొత్తం 86 మంది డ్రైవింగ్ టెస్టులో అర్హత సాధించి రాత పరీక్షకు అర్హులైనారని, 74 మంది డ్రైవింగ్ టెస్టులో ఫెయిల్ అయ్యారని అన్నారు. ఈ పరీక్ష నిర్వహణలో సెలక్షన్ కమిటీ కన్వీనర్‌గా ఎస్‌వోటు జీఎం జీవీ కోటిరెడ్డి, సెక్రటరీగా డీజీఎం పర్సనల్ శివకేశవరావు, మెంబర్‌గా డీజీఎం యోహాన్, సబ్జెక్టు ఎక్స్‌ర్ట్‌గా ఏరియా ఇంజనీర్ ఏజీఎం దుర్గాప్రసాద్, హెడ్డాఫీస్ నుంచి కార్పోరేట్ పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ వ్యవహరించారు. అలాగే బే ఇంచార్జిలుగా సీనియర్ పీవో సంఘమిత్ర, అజయ్, ప్రాక్టికల్ టెస్టు ఇంచార్జిగా ఉపేందర్‌బాబు, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఇంచార్జిలుగా డీవైపీఎం శ్రావణ్‌కుమార్, సీనియర్ పీవో మురళి వ్యవహరించారు. టెస్టు నిర్వహణకు ఎటువంటి ఆటంకం కలగకుండా జరగకుండా ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాసరావు, సెక్యూరిటీ సిబ్బంది సివిల్ డిపార్ట్‌మెంట్, ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ పరీక్ష నిర్వహణ విజయవంతంగా పూర్తి చేసిన అధికారులు, సిబ్బందిని ప్రత్యేక అభినందనలు జనరల్ మేనేజర్ తెలియజేశారు. అనంతరం అర్మత సాధించిన ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెల 30వ తేదీ ఆదివారం రాత పరీక్ష ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏరియా బ్రాంచి సెక్రటరీ మల్లికార్జున్‌రావు, ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, స్పోర్ట్స్ కో ఆరినడనేటర్ సాగర్, పర్సనల్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది సత్యనారాయణ, ఎన్.శ్రీనివాస్, కిషోర్, అరవింద్, ఉమర్, సెక్యూరిటీ సిబ్బంది, సభ్యులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై అవగాహనను పెంచుకోవాలి : సింగరేణి డైరెక్టర్ (పా) ఎన్‌వీకే.శ్రీనివాస్

**కొత్తగూడెం సింగరేణి, జూన్19 – ప్రభాతవార్త:**




క్యాన్సర్‌ను తొలిదశలో గుర్తిస్తే చిక్సిత సులభమవుతుందని సిం గరేణి డైరెక్టర్ (పా) అండ్ ఆపరేషన్స్ ఎన్‌వీకే. శ్రీనివాస్ అన్నారు. బుధవారం కొత్తగూడెం కేసీవోఏ క్లబ్‌లో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, హైదరాబాద్ ఆధ్వర్యంలో నలభైఐదు సంవత్సరాల వయస్సు దాటిన సింగరేణి ఉద్యోగుల కుటుంబసభ్యులు, మహిళా ఉద్యోగులకు రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డైరెక్టర్ (పా) ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు సంస్థ ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. క్యాన్సర్‌పై అవగాహనను పెంచుకోవాలన్నారు. అనంతరం క్యాన్సర్ వైద్యులు శ్రావణి రొమ్ము క్యాన్సర్‌పై అవగాహనను కల్పించారు. పాటించాల్సిన ఆహార నియమాలను వివరించారు.సంచార క్యాన్సర్ స్క్రీనింగ్ వాహనంలో డిజిటల్ మెమోగ్రఫీ, అల్ట్రాసౌండ్ పరికరాలతో స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి లేడీస్ క్లబ్ ప్రెసిడెంట్ డి.హరిణి సత్యనారాయణ రావు, సీఎంవో పి.సుజాత, ఏసీఎంవో విక్టర్ వందనం, డీవైసీఎంవో వీనీల, గైనకాలజిస్టు మాలతి, డాక్టర్ శ్రీనివాసరావు, డీజీఎం(ఐటీ) హరిశంకర్, సేవా కార్యదర్శి మునీలా, సీనియర్ పీఓ ఎం.శ్రీనివాస్, వైద్యసిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

## పాల్గొన్న మంత్రి పొంగులేటి, డిసిసి అధ్యక్షులు



**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**
జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో బుధవారం ఆల్‌ఇండియా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌తో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజాశ్రేయస్సు కోసం పరితపించే ప్రజా నాయకులు రాహుల్‌గాంధీ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో చేసుకోవాలని ఆకాంక్షించారు. కష్టజీవుల తోడు ఆయన మనస్తత్వం అని, త్యాగం ఆయన వారసత్వం అని ఈ దేశపు రేపటి ఆశల రాజర్షి రాహుల్‌గాంధీ అని కొనియాడారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని శాలువాతో సత్కరించినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీలు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల స ంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్, నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహారావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా ఐఎన్‌టియుసి కొత్త సీతారాములు, ఖమ్మం నియోజకవర్గ పిసిసి సభ్యులు, జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సెన్, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, జిల్లా ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, బొమ్మిడి శ్రీనివాస్‌యాదవ్, గజ్జి సూర్యనారాయణ, పల్లెబోయిన భారతి చంద్రం, మందడపు లక్ష్మి మనోహర్, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, తాళ్లూరి హనుమంతరావు, బెడద సత్యనారాయణ, నగర మైనారిటీ సెల్ నాయకులు షేక్ అబ్బాస్ బేగ్, నరాల నరేష్, నగర కాంగ్రెస్ నాయకులు మహమూద్, బండి నాగేశ్వరరావు,బొజెడ్ల సత్యనారాయణ, జిల్లా కిసాన్ కాంగ్రెస్ నాయకులు కొట్టెముక్కల నాగేశ్వరరావు, ప్రతిభారెడ్డి, బచ్చలికూర నాగరాజు, జెర్రిపోతుల అంజనికుమార్, యడవల్లినాగరాజు, తవిడ బోయిన రవి, రియాజ్, నూకారపు వెంకటేశ్వరరావు, ఫజల్, బెజ్జం గంగాధర్, సుబాని, నాగటిచంద్రం, దోన్వాన్ వెంకట్రావు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## పోలీస్ కమిషనర్‌ను కలిసిన ఆర్యవైశ్య నేతలు

**కార్పొరేషన్, జూలై 19, ప్రభాతవార్త:**
నగరంలో జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్, ఏసిపి ప్రసాద్‌ను బుధవారం ఆర్యవైశ్య నేతలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహసభ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు, ఆర్గనైజింగ్‌సెక్రటరీ చారుగుండ్ల వెంకట లక్ష్మి నరసింహారావు, ఉపాధ్యక్షులు డిసిపిరావు, కొంకిమళ్ళ మృత్యుంజయరావు, పబ్లిక్ రిలేషన్ చైర్మన్ పాల్వాయి సీతయ్య, యువత అధ్యక్షులు కొణతం లక్ష్మినారాయణ, చిరు వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు మిట్టపల్లి రవి, టౌన్ పబ్లిక్ రిలేషన్ చైర్మన్ కొల్లా రామారావు, విన్నమూరి వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా సావనీర్‌లో రమేష్ రచన

**ఖమ్మం కల్చరల్, జూన్ 19, ప్రభాతవార్త:**
తెలంగాణ అమెరికా తెలుగు సంఘం మెగా కన్వెన్షన్ 2024 ప్రత్యేక సంచికలో ఖమ్మంకు చెందిన కవి ప్రభుత్వ ఉపాధ్యాయులు డా.కటుకోఝ్వల రమేష్ కవితా రచనకు చోటు దక్కింది. ఈ మేరకు శనివారం టిటిఏ నిర్వాహకుల నుంచి సమాచారం అందుకున్నారు. అమెరికా తెలంగాణ సంఘం మహాసభల సందర్భంగా వెలువడిన సావనీర్‌లో రమేష్ తెలంగాణ భాషా మాదుర్యాన్ని ప్రాశస్త్యాన్ని వివరిస్తూ రాసిన "బాస నీకు దండమే" కవిత ప్రముఖుల సరసన సావనీర్‌లో ప్రచురణకు నోచుకుంది. రమేష్ కవిత అమెరికా సావనీర్‌లో రావటం పట్ల ఉపాద్యాయ సంఘాలు, పలువురు సాహితి మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

## కర్నాటి కృష్ణమూర్తి రిమాండ్ తిరస్కరణ

**ఖమ్మం లీగల్, జూన్ 19, ప్రభాతవార్త:**
ఖమ్మం మున్సిపల్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ 41వ డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణమూర్తి రిమాండ్‌ను న్యాయమూర్తి తిరస్కరించారు. ఖానాపురంహావేలి పోలీసులు నమోదు చేసిన క్రైమ్ నెంబర్ 331/2024యు/ఎస్ఐసి 420,447,427 సెక్షన్ 3ఆఫ్ పిడిపిపి యాక్ట్ క్రింద నమోదు చేసిన కేసు వివరాలు ది.17.06.2024 కేసు నమోదు చేశారు. ఫిర్యాది ఖమ్మం అర్బన్ తహాశీల్దార్‌కు నిందితుడు జీవో నెంబర్ 59 ప్రకారం సర్వేనెంబర్ 86/ఇలో గల స్థలాన్ని రెగ్యులర్‌కై దరఖాస్తు చేయగా అధికారులు తిరస్కరి ంచారు. తనది కానీ స్థలాన్ని తనదిగా పేర్కొంటూ ప్రభు త్వ అధికారులను తప్పుదోవ పట్టించారని తహాశీల్దార్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు మంగళవారం వివిధ సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్‌కు తరలించగా ఇంచార్జ్ రెండవ అదనపు మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి విను కొండ మాధవి రిమాండ్ రిపోర్టును పరిశీలించగా పోలీ సులు 41సిఆర్పిసిని ఫాలో కాలేదని రిమాండ్‌ను తిరస్క రించగా పోలీసులు నిందితుడిని వెనుకకు తరలించారు. కర్నాటి కృష్ణమూర్తి తరపున న్యాయవాదులు తమ వాదనలను న్యాయమూర్తికి వినిపిస్తూ రిమాండ్‌ను తిరస్కరించాలని న్యాయమూర్తిని అభ్యర్థించారు. న్యాయవాదులు బిచ్చాల తిరుమలరావు, మేకల సుగుణరావు, చింతల వెంకట్, లలితవాదించారు.

# అనేమియా ఎలిమినేషన్‌పై అవగాహన ఉండాలి



## డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ మాలతి

**ఖమ్మం, జూన్ 19, ప్రభాతవార్త:**
ప్రభుత్వ మెడికల్ కాలేజీలో నేషనల్ సికెల్ సెల్ అనేమియా ఎలిమినేషన్ మిషన్ అనే కార్యక్రమం బుధవారం జరిగింది. జిల్లా వైద్యఆరోగ్యశాఖ ట్రైబల్ వెల్ఫేర్‌శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థినులకు సికెల్ సెల్ కార్యక్రమంపై అవగాహన, స్కీనింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.మాలతి మాట్లాడుతూ జనటిక్ డిశార్డర్స్ పుట్టకతో వచ్చే సైకెల్ సెల్ అనేమియా వస్తుందని ముఖ్యంగా హెచ్‌బిశాతం తగ్గిన వారికి తగిన పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. సెకెల్ సెల్ వ్యాది హిమోగ్లోబిన్ ప్రబావితం చేసే రుగ్మతల యొక్క సమూహం అని,హిమోగ్లోబిన్ అణువులు వలన వారసత్వంగా సంక్రమించే వ్యాది అన్నారు. రక్తహీనత,నొప్పి, చేతులు, కాళ్లు వాపు, దృష్టి సమస్య ఉంటాయని చెప్పారు. ఈ వ్యాదుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని అందుకు వైద్యఆరోగ్యశాఖతో పాటు టీచర్, ఐసిడిఎస్ సిబ్బంది ప్రతిమీటింగ్‌లో దీని గురించి మాట్లాడి అవగాహన కల్పించాలని చెప్పారు. కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరరావు మాటా ్లడుతూ ఎవరైతే అనేమియాతో ఉంటారో ఆక్సిజన్ తగ్గి నొప్పి కలుగుతుందని, దీనిని కంట్రోల్ చేయాలంటే స్కీనింగ్‌తో పాటు అవగాహన ముఖ్యమని తెలిపారు. డిడి ట్రైబల్ వెల్ఫేర్ విజయలక్ష్మి మాట్లాడుతూ సెకెల్ సెల్ అనే వ్యాది పట్ల అవగాహన, దానివలన కలిగే నష్టాలు ఎలా ఎదుర్కొవాలో తెలుసుకొని 2047 నాటికి పూర్తిగా తొలగించాలన్నా లక్ష్యంతో ప్రతి మండలం, స్కూల్, మాస్ మీటింగ్ ద్వారా అవగాహన కల్పించి పిల్లలందరికి స్క్రీనింగ్ చేయాలని చెప్పారు. ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ ఈ వ్యాది పూర్తిగా నయంకాదని జీవిత కాలాన్ని పెంచవచ్చు అని చెప్పారు. పెండ్లికి ముందు వధూవరులు పరీక్షలు చేయించుకోవాలని, తల్లిదండ్రులకు వుంటే పిల్లలకు వస్తుందని, వారిని కాపాడుకోవటం చాలా ఇబ్బంది అని చెప్పారు.తదనంతరం 106 మంది విద్యార్దులకు స్కీనింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సైదులు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మినారాయణ, ఏటిడిఓ ఖమ్మం,వైరా సిబ్బంది పాల్గొన్నారు.

## సివిల్స్‌కు లాంగ్‌టర్మ్ ఉచిత శిక్షణ

**ఖమ్మం విద్యావిభాగం, జూన్ 19, ప్రభాతవార్త**
సివిల్ సర్వీసెస్ లాంగ్ టర్మ్ 2025 (ప్రిలిమ్స్ కమ్ మెయిన్స్) పరీక్ష కోసం ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు బిసి స్టడి సర్కిల్ డైరెక్టర్ జి.శ్రీలత ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో డిగ్రీ పాసైన బిసి, ఎస్సీ, ఎస్టీ, ఈబిసి అభ్యర్థులు సివిల్ సర్వీసెస్ ఉచిత శిక్షణ కోసం ఆన్‌లైన్‌లో ఆప్లై చేసుకోవాలని తెలిపారు. ఈనెల 19నుంచి జులై 3 వరకు అప్లై చేసుకోవచ్చని తెలిపారు.ఈ కోచింగ్ తరగతులు జులై, 18, 2024 నుంచి ఏప్రిల్ 18, 2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. మొత్తం 150 మంది అభ్యర్థులకు కోచింగ్ ఇవ్వనుండగా అందులో 100 మందికి గాను జులై 7న నిర్వహించే ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్టు ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేస్తారు. మరో 50 మంది అభ్యర్థులను ఇంతకు ముందు యుపిఎస్‌సి వారు నిర్వహించిన సివిల్ సర్వీసెస్ (ప్రిలిమ్స్) పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారిని తీసుకోబడును. వారు సంబంధిత పత్రాలతో జులై 3తేదీన నేరుగా టిజిబిసి స్టడి సర్కిల్ లక్ష్మినగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాద్-5000059లో దరఖాస్తు సమర్పించాలి. ప్రవేశం పొందిన అభ్యర్థులకు లాడ్జింగ్, భోజన, రవాణా ప్రయోజనం కోసం నెలకు రూ.5వేలు, మరియు బుక్‌ఫండ్ నిమిత్తం రూ.5వేలు ఒక్కసారి ఇవ్వబడును. గ్రంధాలయ సదుపాయం కూడా కల్పించారు. ఈ ఉచిత శిక్షణ హైదరాబాద్‌లో ఉండును. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో కుల, ఆదాయ ధ్రువీకరణ, ఆధార్ కార్డు, స్టడి సర్టిఫికెట్లతో ఆప్లై చేసుకోవాలి. డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.టిజిబిసి స్టడిసర్కిల్.సిజిజి.గౌవ్.ఇన్ ద్వారా అప్‌లోడ్ చేయాలి. ఇతర వివరాలకు 9573859598, 9059793456, 9652161850 లో సంప్రదించాలని తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**రఘునాథపాలెం, జూన్ 19, ప్రభాతవార్త:**
రఘునాథపాలెం మండలం కోటపాడు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని మంచుకొండ ఏఏఈ పోలూరు సతీష్ తెలిపారు. ఉదయం 9గంటల నుండి 12 గంటల వరకు కోటపాడు ఫీడర్ మెయిన్ కొరకు కరెంటు నిలిపివేస్తున్నామని పేర్కొన్నారు. వినియోగదారులు ఈ మేరకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.




## పిడుగు పాటుకు రెండు దుక్కిటెద్దులు మృతి

*అశ్వాపురం,జూన్19,ప్రభాతవార్త.*



పిడుగుపాటుకు రెండు దుక్కిటెద్దులు మృతిచెందిన ఘటన మంగళవారం రాత్రి మండలంలోని తురుములగూడెంలో చోటు చేసుకుంది. మంగళవారం రాత్రి ఉరుములు మెరుపులతో మండలంల్ భారీ వర్షం కురిసింది. తురుములగూడెంలోని గుగులోత్ శ్రీను ఇంటి సమీపంలో పిడుగు పడటంతో రెండు దుక్కిటెద్దులు అక్కడికక్కడే మృతిచెందాయి. ఎద్దులపై ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్న సన్నకారు రైతు కుటుంబానికి చెందిన రెండు దుక్కిటెద్దులు చూస్తుండగా ప్రాణాలు కోల్పోవడంతో వారు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ప్రభుత్వం ఆర్థికసాయం అందజేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

## అశ్వాపురం మండలంలో కురిసిన భారీ వర్షం

*అశ్వాపురం,జూన్19,ప్రభాతవార్త.*

చాలా రోజుల తర్వాత మంగళవారం రాత్రి మండలంలో భారీ వర్షం కురిసింది. గత 15రోజులుగా మండలంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడటంతో పత్తి విత్తనాలు నాటిన రైతులు ఒకింత ఆందోళనకు గురయ్యారు. మంగళవారం సాయంత్రంవరకు భానుడు తన విశ్వరూపాన్ని ప్రదర్శించడంతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అయ్యారు. రాత్రి ఏడుగంటలు దాటాక భారీ శబ్దాలు చేస్తూ ఉరుములు మెరుపులతో సుమారు గంటసేపు వర్షం పడటంతో వాతావరణం చల్లబడి ప్రజలు ఉపశమనం పొందారు. భారీవర్షం పడటంతో మండల రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

## ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు

*అశ్వాపురం,జూన్19,ప్రభాతవార్త.*



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినవేడుకలు బుధవారం మొండికుంటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎంపీపీ కమటం నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం యూనియన్ బ్యాంకు ముందు మొక్కను నాటారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర ద్వారా కోట్లాదిమంది ప్రజలను కలిసిన రాహుల్ న్యాయ సంకల్పయాత్ర ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యారని అన్నారు. నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్‌రెడ్డి పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కొండాబత్తుల ఉపేందర్ నాయకులు కందాల వెంకటరెడ్డి మారోజు కృష్ణమాచారి పాదూరు సంజీవరెడ్డి పంపన సత్యనారాయణ సుతారపు రంగయ్య తోట సాయికుమార్ పగిడిపల్లి కుమార్ కారం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కంటి వైద్యపరీక్షలు

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 19 :*



మణుగూరు మండలం కమలాపురం గ్రామంలో బుధవారం భాను బ్లడ్ ఛారిటబుల్ ట్రస్ట్, ఎల్వీప్రసాద్ ఆస్పత్రి వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. సుమారు 100మందికి కంటి వైద్యపరీక్షలు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.రాఘవులు, ఎస్.శివకుమార్, ఏ.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 23న ఏఐటీయూసీ జిల్లా మహాసభ

**- ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.లక్ష్మినారాయణ**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 19 :*




ఈ నెల 23న బూర్గంపాడు మండలం సారపాకలో జిల్లా ఏఐటీయూసీ ద్వితీయ మహాసభలను నిర్వహించనున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు జి.లక్ష్మినారాయణ తెలిపారు. ఆయన బుధవారం మణుగూరు సీపీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ మహాసభలకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ.యూసఫ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్యాచారి, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కె.సాబీర్‌పాషాతో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతారన్నారు. ఈ మహాసభలను సారపాకలోని ఐటీసీ బీపీఎల్ శ్రీసత్యనారాయణస్వామి ఫంక్షన్‌హాలు నందు నిర్వహించడం జరుగుతుందని, పెద్దసంఖ్యలో ఏఐటీయూసీ నాయకులు, ప్రజాసంఘాల బాధ్యులు హాజరై జయప్రదం చేయాలన్నారు. దేశంలో, రాష్ట్రంలో కార్మికవర్గం ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించి, భవిష్యత్ కార్యచరణను మహాసభల్లో రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు రామనర్సయ్య, రాయలభిక్షం, జి. వెంకటేశ్వర్లు, ఆదెర్ల సురేందర్, ఆర్.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ పుట్టినరోజు వేడుకలు

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 19 :*



మణుగూరు మండల కేంద్రంలోని పినపాక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్‌గాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ చేతులమీదుగా పుట్టినరోజు వేడుకల కేక్‌ను కట్‌చేసి నాయకులకు, కార్యకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాటిబోయిన నాగేశ్వరరావు, సామా శ్రీనివాసరెడ్డి, శివసైదులు, జి.కోటేశ్వరరావు, గాండ్ల సురేష్, వీరన్న, వెంకట్రావుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**- మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 19 :*

ఈ నెల 20న జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివకుమార్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలోని అన్ని ఉపకేంద్రాల్లో, ఆమ్ సెంటర్లలో సికీల్‌సెల్ పరీక్షలు చేసినవారికి కార్డులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అన్నిశాఖల వారు సమన్వయంతో పనిచేసి 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలందరికీ అల్బెండేజోల్ మాత్రలు ఇప్పించాలని అన్నారు. అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. డాక్టర్ నిషాంత్‌రావు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాన రహదారి వెంట రక్షణ చర్యలు చేపట్టాలి

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు టీబీజీకేఎస్ నాయకుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 19 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2, కేపీయూజీ గనులకు కార్మికులు వెళ్లే ప్రధాన రహదారి వెంట రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఇన్‌చార్జి నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యామ్‌సుందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పవన్‌కుమార్, ఇజ్రాయిల్, నాగేశ్వరరావు, వినయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగళ్ళపల్లి లిఫ్ట్‌కు నిధులు కేటాయించాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని ప్రగళ్ళపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి పనులను ప్రారంభించాలని సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ములకపాడు గ్రామం వద్ద యలమంచి సీతారామయ్య భవన్‌లో సీపీయం పార్టీ మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు కారం పుల్లయ్య అధ్యక్షతన బుధవారం జరిగాయి. ఈ శిక్షణ తరగతులకు మచ్చా వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ... ప్రభుత్వాలు మారుతున్నా ప్రగళ్ళపల్లి లిఫ్ట్‌కు మోక్షం కలగడం లేదని, లిఫ్ట్ ఇరిగేషన్ అభివృద్ధి పనులు చేపట్టినట్లు అయితే సున్నంబట్టి నుంచి కొత్తపల్లి వరకు సుమారుకు రూ.40వేల ఎకరాలు సాగునీరు అందుతుందని ఎన్నో సంవత్సరాలుగా ఆదివాసీలు సాగునీరు కోసం ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. అలాగే వర్షాకాలం వ్యవసాయ పనులు ప్రారంభం అవుతున్న దృష్ట్యా రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే శిక్షణా తరగతుల్లో భాగంగా దుమ్ముగూడెం మండలంలో సీపీయం పార్టీకు పూర్వ వైభవం తీసుకురావాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీయం పార్టీ అనునిత్యం పోరాటాలు చేస్తుందని ఈ సందర్భంగా కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, యలమంచి శ్రీనుబాబు, కొడాలి లోకేష్‌బాబు, బొల్లి సత్యనారాయణ, మర్మం సమ్మక్క పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టీయూసీ పిట్ కమిటీ మీటింగ్



*రుద్రంపూర్, జూన్ 19 - ప్రభాతవార్త:*
ఆర్‌సీహెచ్‌పీలో ఐఎన్టీయూసీ పిట్ కమిటీ మీటింగ్‌ను పిట్ కార్యదర్శి శంకర్‌బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని ఆర్‌సీహెచ్‌పీలో ఉన్న సమస్యలను పిట్ కమిటీకి వివరించారు. సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తానని, అదే విధంగా అందరినీ కలుపుకొని టీం వర్క్ ద్వారా ముందుకు పోయే విధంగా చూస్తామని, ఇక్కడ ఉన్న సమస్యలను యాజమాన్యంతోను, యూనియన్ అధినాయకత్వంతో మాట్లాడి ఈ సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌస్, శంకర్‌బాబు, బిక్షపతి, కమల్ అహ్మద్, కొమరయ్య, ఉమేషన, రాధాకృష్ణ, ఈశ్వర్, శ్రీనివాస్ రెడ్డి, క్రాంతి కుమార్, బెల్లంకొండ ప్రవీణ్‌కుమార్, ప్రేం కుమార్, నరేష్, శ్రీనివాస్, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## సికిల్‌సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన కార్యక్రమం



*కొత్తగూడెం అర్బన్, జూన్ 19 - ప్రభాతవార్త:*
మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు అర్బన్ హెల్త్ సెంటర్‌లో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కౌన్సిలర్ సత్యనారాయణచారి పాలొనగని మాట్లాడుతూ... ప్రధాని నరేంద్రమోడీ 2047 నాటికి సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి రహిత భారత్‌గా మార్చడానికి పిలుపునివ్వడం జరిగిందని, దానిలో భాగంగా అర్బన్ హెల్‌నత సెంటర్ డాక్టర్ సాహితి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. వంశపారంపర్యంగా వచ్చే వ్యాధులలో ఒకటే సికిల్ సెల్ ఎనిమీయా నివారణకు అందరూ పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సీహెచ్‌వో శారద, స్టాఫ్ నర్సు, ఏఎన్ఎంలు, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 21న మిట్టపల్లి స్టూడియో ఆధ్వర్యంలో డాన్స్ ఆడిషన్స్

*కొత్తగూడెం టౌన్, జూన్ 19 - ప్రభాతవార్త:*



ఈ మధ్య కాలంలో మిట్టపల్లి స్టూడియో నుంచి విడుదలైన అమ్మ పాడే జోలపాట రెండు తెలుగు రాష్ట్రాలని ఆకట్టుకొని యూ ట్యూబ్ చరిత్రలోనే అతి పెద్ద విజయాన్ని సాధించింది. ఈ పాట ప్రతీ చోట వినిపిస్తూ ఇటీవల కాలంలో అమ్మ సెంటిమెంట్‌తో ట్రెండ్ సృష్టిసోనతంది. విశేష ప్రేక్షాదరణ పొందిన ఈ భారీ ప్రాజెక్టుని అందించిన మిట్టపల్లి సురేందర్ ఇప్పుడు తాజాగా సింగరేణిపై ఒక పాటని రూపొందించారు. ఈ పాట కూడా సింగరేణి చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఒక కొత్త ఉత్సాహాన్ని తెచ్చేలా సురేందర్ ఈ పాటని రచించి సంగీతం సమకూర్చగా సింగరేణి ఏరియాకు చెందిన పారనంది ఈశ్వర ప్రసాద్ అనే ర్యాపర్ అద్భుతంగా ఆలపించారు. మిట్టపల్లి స్టూడియో నుంచి రాబోయే ఈ సింగరేణి పాటలో సింగరేణి ప్రాంత కళాకారులనే పాత చిత్రీకరణలో భాగస్వాముల్ని చేయాలనే దృఢ సంకల్పంతో ఈ నెల 21వ తేదీన ఖమ్మం, కొత్తగూడెం, మణుగూరు, పాల్వంచలోని సింగరేని యువ నృత్య కలాకారుల ఎంపిక కోసం కొత్తగూడెంలో స్థానిక భజనమందిర్‌లోని పద్మశాలి భవన్‌లో డాన్స్ ఆడిషన్స్ నిర్వహిస్తున్నామని, ఉమ్మడి జిల్లాల యువ నృత్య కళాకారులు 18 ఏళ్ల నుంచి 25 ఏళ్లలోపు యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఈవో పుల్ల సతీష్‌కుమార్ తెలిపారు. ఈ ఆడిషన్స్‌లో పాల్గొనాలనుకునే ఔత్సాహికులు కొత్తగూడానికి చెందిన గాజుల శ్రీనివాసరావు 9110530053 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్ చైర్‌పర్సన్



*కొత్తగూడెం టౌన్, జూన్ 19 - ప్రభాతవార్త:*
జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జితేష్ వి పాటిల్‌ను మున్సిపల్ చైర్‌ఫర్సన్ కాపు సీతాలక్ష్మీ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందించారు. మున్సిపాలిటీ స్థితిగతులను వివరించి ప్రగతి పథంలో నడిపించడానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషాంజన్‌స్వామి, మేనేజర్ ఎల్‌వీ సత్యనారాయణలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు నిత్యావసరాలు సకాలంలో అందించాలి



*కొత్తగూడెం టౌన్, జూన్ 19 - ప్రభాతవార్త:*
అంగన్‌వాడీకేంద్రాలకు పప్పు, నూనె, పాలు, గుడ్లు సకాలంలో అందించాలని నూలన జిల్లా కలెక్టర్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఏఐటీయూసీ నాయకులు కలెక్టర్ జితేష్ వి పాటిల్‌తో పాటు జిల్లా సంక్షేమాధికారి విజేతను కలిసి సమస్యలు వివరించారు. వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నరాటి ప్రసాద్, వేర్పుల మల్లికార్జున్, కంచర్ల జమలయ్య, నగేష్, అంనగ్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు గోనె మణి, ప్రమీల, కారం వసంత, రమాదేవి, రాజ్యలక్ష్మీ, శ్రీదేవి, కమల, దేవి, ధనలక్ష్మీలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ



*లక్ష్మీదేవిపల్లి, జూన్ 19 - ప్రభాతవార్త:*
నేను సైతం మీకోసం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని హరియాతండా పంచాయతీలో ఉన్న మండల ప్రజా పరిషత్ పాఠశాలలో చదువుతున్న నిరుపేద గిరిజన విద్యార్థులకు నోట్ పుస్తకాలను అందజేశారు. మండల ఎస్సై రమణారెడ్డి చేతుల మీదుగా వీటిని పంపిణీ చేశారు. ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు సునీత, అనీత, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయంను పరామర్శించిన కొత్వాల



*పాల్వంచ టౌన్, జూన్ 19 - ప్రభాతవార్త:*
జిల్లాలోని పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాతృమూర్తి పాయం రాములమ్మ ఇటీవల మరణించారు. బుధవారం మణుగూరులోని ఎమ్మెల్యే స్వగృహంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు వెళ్లి ఆయనను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి ముతనతయ్య, కొండం వెంకన్న, యర్రంశెట్టి మధు, ఏలూరు కోటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ



*చంద్రుగొండ, జూన్ 19 - ప్రభాతవార్త:*
చంద్రుగొండలోని రైతువేదికలో బుధవారం నుంచి అంగన్‌వాడీ టీచర్లకు మూడు రోజుల పాటు శిక్షణా తరగతులు ప్రారంభించారు. నూతన జాతీయ విద్యావిధానంపై అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణా తరగతులు ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనీలు నాగమణి, రమాదేవిలు శిక్షణ ఇస్తున్నారు. బాల్య ఆరంభ దశ విద్య ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంంలో ఐసీడీఎస్ సీడీపీవో నిర్మలాజ్యోతి, సూపర్‌వైజర్లు సుజాత, గంగాజలం, రాజ్యలక్ష్మీ పాల్గొన్నారు.

## నేషనల్ సికిల్‌సెల్ అనీమియా ఎలిమినేషన్ మిషన్ కార్యక్రమం



*చుంచుపల్లి, జూన్ 19 - ప్రభాతవార్త:*
మండలంలోని రుద్రంపూర్ హైస్కూల్‌లో పెనగడప పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సీకిల్ సెల్ అనీమియా ఎలిమినేషన్ కార్యక్రమాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి నేహా అమ్రిన్ పాల్గొని విద్యార్థులకు అవగాహ కల్పించారు. సికిల్ సెల్ అనేది హిమోగ్లోబిన్ ప్రభావితం చేసే రుగ్మతల సమూహం అని, హిమోగ్లోబిన్



శరీరంలో వివిధ రకాల కణాలకు ఆక్సీజన్ అందించడంలో బాధ్యత వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రరమంలో ఎంపీవో గుంటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవరావు, హెచ్ఎం బాలాజీ, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత

*పాల్వంచ క్రైం, జూన్ 19 - ప్రభాతవార్త:*
పాల్వంచ మండలం కేశవాపురం గ్రామంలో ఓ కార్పెంటర్ ఇంట్లో అక్రమంగా ఉన్న టేకు కలపను అటవీశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కలపను కలపడిపోకు తరలించారు. దాదాపు 15 వేల విలువ చేసే మొద్దులను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

# విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఈకి బీజేపీ నాయకుల వినతి

*కొత్తగూడెం, జూన్ 19 - ప్రభాతవార్త:*

విద్యుత్ సమస్యల పరిష్కారంపై సూపరింటెండెంట్ ఆఫన ఇంజనీర్ ఆపరేషన్ సర్కిల్ కార్యాలయంలో బీజేపీ జిల్లా అద్యక్షుడు కేవీ రంగాకిరణ్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. జిల్లాలో విద్యుత్‌శాఖలో సుమారుర నాలుగు లక్షల 50 వేల సర్వీసులు ఉన్నాయని, ప్రతీ వెయ్యి సర్వీసులకు ఒక లైన్‌మెన్, జూనియర్ లైన్‌మెన్ ఉండాలని కానీ, ఆ విధంగా ఈ జిల్లాలో సిబ్బంది లేరని, ఈ జిల్లాలో సుమారు 50 సబ్ స్టేషన్లు న్నాయని, ప్రతీ సబ్ స్టేషన్‌లో సూమరు 40 మంది ఆపరేటర్లు తక్కువగా ఉన్నారని అన్నారు. సబ్ స్టేషన్ ఆపరేటర్లలో వివిధ శాఖల్లో పనిచేసి రిటైర్డ్ అయిన సిబ్బందిని పెట్టుకోవడం వల్ల కూడా ఇబ్బంది కలుగుతుందని అన్నారు. జిల్లా



వ్యాప్తంగా ప్రతీరోజు ఎటువంటి సమాచారం లేకుండా ప్రతీ గంటకు రెండు గంటలకు విద్యుత్ సదుపాయం నిలిచిపోవడం జరుగుతుందని, ఈ అప్రకటిత విద్యుత్ కోతలతో జిల్లాలోని 23 మండలాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అన్ని సమస్యలు పరిష్కరించి ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొనిశెట్టి వెంకటేశ్వర్లు, రాయుడు నాగేశ్వరరావు, కొమ్ము వంశీ, ఎండీ సలీం, కటికల రంజిత్, సాయి కిరణ్, మాలోత్ ప్రశాంత్ నాయక్, పాపావత్ నేందర్, కరకపల్లి నాగరాజు, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# భూపతయ్య ఆశయ సాధన కోసం పాటుపడాలి: తమ్మినేని

*కొణిజర్ల, జూన్19,ప్రభాతవార్త:*

చింతనిప్పు భూపతయ్య ఆశయ సాధన కోసం నేటి తరం నాయకులు, కార్యకర్తలు పాటుపడాలన్నారు. మండల పరిధిలోని చిన్నమునగాల గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు చింతనిప్పు భూపతయ్య మొదటి వర్ధంతి బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరై భూపతయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ భూపతయ్య కుటుంబానికి పార్టీ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం అమరజీవవి సిపిఎం సీనియర్ నాయకుడు ఇల్లందుల వెంకటి, పెద్ద కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స చేయించుకొని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొప్పుల క్రిష్ణయ్య, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి క్రిష్ణ, మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, మండల కమిటీ సభ్యులు బోయినపల్లి శ్రీనివాసరావు, చింతనిప్పు వెంకయ్య, నర్సింహారావు, చెరుకుమల్లి




మోహన్‌రావు, టిడిపి మండల అధ్యక్షులు తాతా సుధాకర్, సొసైటీ మాజీ అధ్యక్షుడు మోత్కూరి వెంకటేశ్వరరావు, భూపతయ్య, సతీమణి హేమలత, కుమార్తెలు శిరీష, హరిత, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# దయాకర్‌రెడ్డిని కలిసిన డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

*కామేపల్లి, జూన్ 19 ప్రభాతవార్త:*

విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మేనల్లుడు పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇన్‌చార్జ్ తంబూరు దయాకర్‌రెడ్డిని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఖమ్మం క్యాంప్ ఆఫీస్‌లో బుధవారం కలిశారు. దిగ్విజయంగా విదేశీ పర్యటన ముగించుకుని వచ్చినందుకు ఆత్మీయ ఆలింగనం చేసుకుని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బమ్మిడి శ్రీనివాస్, కామేపల్లి మండల ఎల్‌హెచ్‌పిఎస్ అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, అమరం శిరీష, అమరం రూప, కేతనబోయిన వెంకటేష్, కన్నెబోయిన సీతారామయ్య,



మందారపు శ్రీనివాసరావు, నున్న గోవిందరావు, భవనాసి గణేష్, మల్లెల నాగేశ్వరరావు, దేగల ఉపేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేయటం హర్షణీయం

*కామేపల్లి, జూన్ 19 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దగ్గర నుండి ఎన్నో ఏళ్ళుగా ఎదురుచూస్తున్న ఉపాధ్యాయుల పండిట్ పీఈటీల అప్గ్రెడేషన్, పదోన్నతుల ప్రక్రియను ఎట్టకేలకు ప్రభుత్వం విజయవంతంగా పూర్తి చేసినందుకు పీఆర్టీయు కామేపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు, పి.రాములు బుధవారం హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని వేల మంది ఉపాధ్యాయులు పదోన్నతులు పొందారని, అదే విధంగా అనేక పాఠశాలల్లో ఖాళీ పోస్టులు భర్తీ అయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వారు ధన్యవాదాములు తెలిపారు. అదే విధంగా మిగిలిపోయిన ఉపాధ్యాయుల బదిలీలను కూడా ఎన్ని ఆటంకాలు ఎదురైనా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పాఠశాలలో విద్యుత్ బిల్లులను ప్రభుత్వమే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాలల్లో పరిశుభ్రతకు ఫార్ట్ టైం వర్కర్లను పునర్ నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో



జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి కెవి రమణ, జిల్లా కార్యదర్శి ఎస్.నాగిరెడ్డి, నాయకులు జైబ, మురళీధర్‌రెడ్డి, టి.వెంకన్న, డి.మాలిక, బి.జయ, సునీత, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

*పర్వతగిరి, జూన్ 19, ప్రభాతవార్త*

పర్వతగిరి లో పట్టణ అధ్యక్షులు కుసుం రామ్ చందర్ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

# ఎడవల్లి నాయకత్వం బలపరుస్తున్న రాహుల్‌గాంధీ పుట్టినరోజు వేడుకలు



*పాల్వంచ, జూన్ 19 - ప్రభాతవార్త:*

రాష్ట్ర నాయకుడు ఎడవల్లి కృష్ణ నాయకత్వం బలపరుస్తూ ఘనంగా జననేత రాహుల్‌గాంధీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏ బ్లాక్ అధ్యక్షుడు చావా వీరయ్య చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. కేక్ కట్ చేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, అనుబంధ సంఘాల నాయకులు, యూత్ నాయకులు సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం వీరయ్య చౌదరి మాట్లాడుతూ... భావిభారత ప్రధాని మన రాహుల్‌గాంధీ అని, దేశం



కోసం భారత్‌జోడో యాత్ర చేసి దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో దేశ ప్రజల మన్ననలు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మండల అద్యక్షుడు కట్ట సోమయ్య, పట్టణ అద్యక్షుడు నరసింహాచారీ, నాగిరెడ్డి, చెన్నమల్లు, దస్తగిరి, ఓలపల్లి రాంబాబు, అంకుష్ పాషా, మంజూర్, రాములు నాయక్, విన్నంశెట్టి రంగారావు, పెంకి శ్రీను, యూత్ నాయకులు దేవీలాల్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ షఫీ, హుస్సేన్, కోటి బసవయ్యలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

*పాల్వంచ టౌన్, జూన్ 19 - ప్రభాతవార్త:*



గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ కార్యకర్తల మీద పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయాలని పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు డిమాండ్ చేశారు. రాజ్యాంగ హక్కులైన నిరసన ప్రదర్శనలు రాస్తారోకోలు, గత సీఎం కేసీఆర్ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు జిల్లా పర్యటనలు సందర్భంగా ముందస్తు అరెస్టు చేసి కక్ష పూరితంగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు మీద పెట్టిన కేసులు ఎత్తివేయాలని కోరారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్‌గౌడ్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు.

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్



*వైరా, జూన్19,ప్రభాతవార్త:*

వైరా మండలంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ చేతుల మీదుగా 33 మంది లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైరా మండల ఎంపిపి వేల్పుల పావని, వైరా జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, వైరా సొసైటీ అధ్యక్షులు బొర్రా రాజశేఖర్, వైరా పురపాలక సంఘం అధ్యక్షులు సూతకాని జైపాల్, వైరా మండల కాంగ్రేస్ అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, వైరా మండల ఎంపిటిసిలు మట్టూరి కృష్ణారావు, శీలం వెంకట్రామిరెడ్డి, వైరా మండల తహశీల్దార్ శ్రీనివాసరావు, మండల రెవిన్యూ అధికారులు, లబ్దిదారులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధి పుట్టినరోజు వేడుకలు



*వైరా, జూన్19,ప్రభాతవార్త:*

రాహుల్‌గాంధి జన్మదినవేడుకలు వైరా మండల కాంగ్రేస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాటానడుతూ అలుపెరగని సేవకుడు నిత్యం ప్రజల మధనయలో ప్రజా సమస్యలపై పోరాడే వ్యకినత వంటి చేత్తో నడిపే సామర్ధ్యం గల నాయకత్వం కలిగిన వ్యక్తి భారతదేశంలో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి ప్రజల మన్ననలు పొందిన నాయకుడు దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబ నుంచి వచ్చిన గొప్ప నేత రాహుల్‌గాంధి పుట్టినరోజు సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ రాహుల్‌గాంధి మరెన్న పుట్టినరోజులు జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని, కాబోయే ప్రధాని రాహుల్‌గాంధినే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, వైరా సొసైటీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, బిడికె.రత్నం, వైరా జెడ్పిటిసి కనకదుర్గ, వైరా ఎంపిపి వేల్పుల పావని, దొడ్డా పుల్లయ్య, శీలం వెంకట్రామిరెడ్డి, మట్టూరి కృష్ణారావు, పాలేటి నర్సింహారావు, పొదిల హరినాథ్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారాం, మిట్టపల్లి నాగి, రావూరి శబరి, కట్ల నాగరాజు, వెంపటి రంగారావు, కంభంపాటి సత్యనారాయణ, సూర్యదేవర శ్రీధర్, ఏదునూరి శ్రీను, కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు.

### ప్రతి పౌరుడు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

*వైరా, జూన్19,ప్రభాతవార్త:*

వైరా నియోజకవర్గ కేంద్రం వెలుగు ఆఫీస్‌లో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మానవ హక్కులపై అవగాహన సదస్సు జరిగింది. హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ జనరల్ సెక్రటరీ ఆదూరి మణి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఫౌండేషన్ అధ్యక్షులు దాస్ మాట్లాడుతూ ప్రతి మనిషి రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులపై అవగాహనను పెంపొందించుకోవాలని కోరారు. వినియోగారుల హక్కుల చట్టం, మహిళా చట్టం, ఫోక్స్ చట్టం, ఆన్‌లైన్ మోసాలు మొదలగు వాటిపై అవగాహన కలిగి ఉండాలని, ఏ చట్టం ఏమి చెబుతుందో తెలియజేశారు. సేవా మితి అధ్యక్షులు ఆదూరి ఆనందం మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టాలని, విద్యాహక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మైనర్ బాలికలపై జరుగుచున్న అఘాయిత్యాలను ఎదుర్కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం శ్యామ్, ఎనుముల రుక్మిణి, తేళ్లూరి చిన్న ఏసు, బొడ్డపాటి దాస్, మహేంద్రనాథ్, కరిశ రమణ, గంజాయి కుమారి, కువ్వారపు విజయరావు, చిల్లిముంతల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలకు తరలిన మండల పాత్రికేయులు



*కారేపల్లి, జూన్ 19,, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (ఐజేయు) 3వ రాష్ట్ర మహాభలకు బుధవారం సింగరేణి మండల జర్నలిస్టులు ఆ సంఘం మండల కన్వీనర్ తేళ్ళ శ్రీనివాసరావు నేతృత్వంలో తరలివెళ్ళారు. ఈ సందర్భంగా కన్వీనర్ తేళ్ళ శ్రీనివాసరావు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరుగుతున్న 3వ మహాసభ విజయవంతంగా నిర్వహించేందుకు ఖమ్మం జిల్లా సంఘం సభ్యులు ప్రతిష్టాత్మకంగా ఏర్పట్లను నిర్వహించారన్నారు. సుమారు 65సంవత్సరాల చరిత్ర కలిగిన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ సంఘానికి అనుబంధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘానికి కొనసాగింపుగా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఏర్పడిందన్నారు. ఈ సభకు సుమారు 7రాష్ట్రాల నుంచి ప్రతినిధులు వచ్చి తమ ఉపన్యాసాన్ని జిల్లా నాయకత్వం ఇచ్చిన అతిథ్యాన్ని స్వీకరించి అభినందించారన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హాజరై జర్నలిస్టుల సంక్షేమానికి వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘటించారన్నారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర పాత్రికేయం క్రమశిక్షణ, నైపుణ్యం దిశగా పయనిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయులు కొండపల్లి వెంకటేశ్వర్లు, ఏపూరి లక్ష్మీనారాయణ, కొత్తూరు శ్రీనివాస్, చిన్ని ప్రవీణ్‌కుమార్, ముక్క వెంకటేశ్వర్లు, బానోత్ బాలు, జంగా నరేష్, బోడ అశోక్, భయ్యా నాగేశ్వరరావు, ఆదేరనఓల నాగరాజు, ఆదెర్ల శంకర్, రాధా గోవిందు, సతీష్, భూక్యా రామ్‌కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పోడులో పంట రక్షణకు ప్రభుత్వం ఏర్పాట్లు చేయాలి....




*కారేపల్లి, జూన్ 19, ప్రభాతవార్త :*

గిరిజన అభివృద్ధి కాగితాలపై పరిమితమైంది తప్ప... క్షేత్రస్థాయిలో కనిపించటం లేదని తెలంగాణ గిరిజన సంఘం కారేపల్లి మండల అద్యక్షులు అజ్మీర శోభన్‌నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కారేపల్లి మండలం చీమలపాడులో గిరిజన సంఘ సమావేశంలో అజ్మీర రాందాస్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో అజ్మీర శోభన్‌నాయక్ మాట్లాడుతూ.... ఖమ్మంలో ఐటీడీఏ మాటలకే తప్ప ఆచరణ నోచుకోలేదన్నారు. గిరిజన విద్య ప్రాముఖ్యత ఎంతో ఉన్నా ఏజన్సీలో విద్యాలయాల పరిస్థితి దయానీయంగా ఉందన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఏండ్ల తరబడి ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నా పట్టింపు లేకుండా పోయిందన్నారు. ఆశ్రమ పాఠశాలలో వసతుల పట్ల వివక్షత కనిపిస్తుందని దీంతో విద్యార్ధులు పాఠశాలలకు దూరం అవుతూన్నరన్నారు. పోడులో పంటలను రక్షించుకోవటానికి కావాల్సిన బోర్లు, విద్యుత్ సౌకర్యం వటి ఏర్పాట్లు ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. గిరిజనులు తమ హక్కులు, చట్టాలు, నేటి రాజకీయ పరిస్థితులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనిలో భాగంగా గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 20,21వ తేదీలలో వైరాలో రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి గిరిజన సంఘం రాష్ట్ర నేతలు రమావత్ శ్రీరాంనాయక్, భూక్యా వీరభద్రం, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌లు హాజరుకానున్నారన్నారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాలోత్ శ్రీను, అజ్మీర శ్రీను, చందర్, రమేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## ఎన్నో సంవత్సరాల నిరీక్షణకు తెర
### ఎట్టకేలకు పూర్తి అయిన బీటీ రహదారులు



*కారేపలి, జూన్ 19, ప్రభాతవార్త :*

సింగరేణి మండల పరిధిలోని గిద్దవారిగూడెం టూ ఇల్లందు, ఖమ్మం ప్రదాన రహదారి మార్గం వర్క్ గల రహదారి గాందీనగర్ టూ గాదెపాడు వరకు గల రహదారి మార్గం ఎట్టకేలకు ఇటీవలె బీటీ రహదారి నిర్మాణం పూర్తి అయ్యింది. గత కొన్ని సంవత్సరాలుగా ఈ రహదారి మార్గాలు అద్వానంగా ఉండటంతో వాహనదారులకు ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పూర్తి అయిన కారేపల్లి మండల పరిధిలోని గాదెపాడు చెరువు కట్టపై మంజూరైన బీటీ రోడ్డు నిర్మాణ పనులు ఎట్టకేలకు పూర్తి అయ్యాయి. ఐపీడీఏ ద్వారా రూ. 2కోట్లు విలువ గల రోడ్డు నిర్మాణ పనులు గాందీ నగరం నుండి గాదెపాడు వరకు ఏర్పాటు చేశారు. ఈ రోడ్డు నిర్మాణ పనుల కోసం ఈ ప్రాంత సామాజిక కార్యకర్త వేముల రామ్మూర్తి ఎంతో కృషి చేసి ఈ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయించారు. అదే విధంగా గిద్దవారిగూడెం కిలో మీటర్ పైగా రహదారి మార్గానికి బీటీ నిర్మాణం పూర్తి కావడంతో ఏజెన్సీ పంచాయితీల గ్రామాలకు వెళ్ళేదకు ఎంతో ఉపయోగకరంగా మారుతుంది.

## దయాకర్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



*కారేపల్లి, జూన్ 19,, ప్రభాతవార్త :*

రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మేనల్లుడు క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తంబూరి దయాకర్‌రెడ్డిని బుధవారం కారేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. దయాకర్‌రెడ్డి విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశానికి వచ్చిన సందర్బంలో ఖమ్మం మంత్రి కార్యాలయంలో మండల నాయకులు కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా పార్టీ కార్యక్రమాలపై చర్చించినట్లు మండల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, డేగల ఉపేందర్, నూన్న కాంతయ్య, బండారి మురళీ, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీ... వృద్దునికి తీవ్ర గాయాలు

*కామేపల్లి, జూన్ 19 ప్రభాతవార్త:*

ఆరోగ్యం బాగాలేక నీరసించి రోడ్డు ప్రక్కన నిద్రిస్తున్న వృద్దుడిని కారు ఢీకొనంతో తీవ్రంగా గాయపడిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది పండితాపురానికి చెందిన నర్సయ్య అనే వృద్దుడు సంతకు వచ్చి తిరుగు ప్రయాణ సమయంలో ఆరోగ్యం బాగాలేక నీరసంగా ఉండటంతో రోడ్డు ప్రక్కన నిద్రించాడు. ఆ రహదారిలో ప్రయాణిస్తున్న కారు అతనిపై భాగం నుండి వెళ్ళింది. దీంతో అతనికి తీవ్రగాయాలు అయ్యాయి. గాయపడిన అతనికి 108 సిబ్బంది ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం వైద్యశాలకు తరలించారు.

## తల్లాడలో రాహుల్‌గాంధి జన్మదిన వేడుకలు



*తల్లాడ, జూన్ 19, ప్రభాతవార్త*

ప్రియతమ నేత, ప్రజా నాయకుడు రాహుల్‌గాంధి జన్మదిన వేడుకలను బుధవారం తల్లాడ పట్టణంలోని మట్టమ్మ హోటల్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కేక్ కట్ చేసి, రాహుల్‌గాంధికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, వేమిశెట్టి నాగన్న, ఎర్రి నరసింహారావు, కటికి కిరణ్, సరికొండ రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తొలిదశ ఉద్యమకారుడికి సన్మానం



*తల్లాడ, జూన్ 19, ప్రభాతవార్త*

జిల్లా ఉద్యమకారుల సంక్షేమ సంఘం, తొలిదశ ఉద్యమకారుడు సుగ్గల ఈశ్వర లింగం చారిను బుధవారం మలిదశ ఉద్యమకారుడు, జిల్లా సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు ఎన్. కాంతేశ్వరరావు ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి నాళ్ళల్లో 1967-1972 ఉద్యమంలో ఆయన జిల్లా కన్వీనర్‌గా పనిచేసి జైలు జీవితం గడిపినట్లు గుర్తు చేశారు. తెలంగాణ కోసం తన ఆస్తులిని సైతం పణంగా పెట్టినట్లు ఆయన తెలిపారు.

## మోడి చిత్రపటానికి క్షీరాభిషేకం



*తల్లాడ, జూన్ 19, ప్రభాతవార్త*

17వ విడత కిసాన్ సమాన్ నిధి యోజన విడుదల కార్యక్రమం సందర్భంగా భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో రింగ్ సెంటర్ నందు బుధవారం భారత ప్రధాని నరేంద్ర మోడి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. బిజేపి మండల శాఖ అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు చల్లా నాగులు, నన్నపనేని శారద, గాదె కృష్ణారావు, వాడవల్లి నాగేశ్వరరావు, ఎల్లంకి సుధాకర్, రాయల రమేష్, వల్లా నరేష్,పెరిక కిరణ్, చల్లా కృష్ణ, వేముల వెంకట రామయ్య, శీలం మహేష్‌రెడ్డి, రైతులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాక్షి విలేకరికి పితృవియోగం

*కల్లూరు, జూన్ 19, ప్రభాతవార్త*

కల్లూరులో సాక్షి దిన పత్రిక సీనియర్ జర్నలిస్టు గంగుల గోపికి పితృవియోగం కలిగింది. ఆయన తండ్రి గంగుల గోపి తండ్రి గంగుల పుల్లయ్య (80) బుధవారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మువ్వా విజయబాబు తదితరులు చరవాణిలో గంగుల గోపి కుటుంబాన్ని పరామర్శించారు. సంతాపం తెలిపిన వారిలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి



చందర్‌రావు, నాయకులు దూపకుంట్ల నరసింహారావు, లక్కినేని రఘు తదితరులు పుల్లయ్య పార్థీవదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## అరుంధతి రాయ్‌పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఉపసంహరించుకోవాలి

*తల్లాడ, జూన్ 19, ప్రభాతవార్త*



ప్రముఖ రచయిత్రి అరుంధతి రాయ్‌పై బిజెపి మోడి ప్రభుత్వం బనాయించిన కూర చట్టం ఉప కేసును ఉపసంహరించుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా ఎస్‌కె. లాల్‌మియా, తల్లాడ మండల సహాయ కార్యదర్శి డి. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 14 సంవత్సరాల నాడు ఆమె మీద బనాయించిన తప్పుడు కేసును తిరిగి ఎటువంటి విచారణ లేకుండా ఆమెను పౌర సమాజం నుండి నిర్బంధంలోకి నెట్టి వేయడానికి పాలకులు కుట్ర పన్నుతున్నారని వారు విమర్శించారు. ప్రజా ఉద్యమకారులపైన, పౌర హక్కుల సంఘాల నాయకులపైన, మైనార్టీలు, దళితులపై, ఆదివాసులపై కుట్రపూరితంగా మోడి ప్రభుత్వం ఉపా కేసులు బనాయించి జైల్లో నిర్బంధిస్తున్నారని ఇది, ప్రజాస్వామ్యానికి విరుద్ధమని తెలిపారు. తక్షణమే అరుంధతి రాయ్, కాశ్మీర్ మాజీ ప్రొఫెసర్ షేక్ షౌకత్‌పై, ప్రజా ఉద్యమకారులపై పెట్టిన తదితర అక్రమ కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## కౌలు రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలి



*తల్లాడ, జూన్ 19, ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం కౌలు రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శనరావు డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ కౌలు రైతుల సంఘం రాష్ట్ర సదస్సు, కౌలు రైతుల రాష్ట్ర ఉపాధ్యక్షులు మాదినేని రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధరణిలో రద్దు చేసిన సెక్షన్ 26ను



పునరుద్ధరించాలని, పంటల ధరలపై బోనస్ ఇవ్వాలని, ప్రకృతి వైపరీత్యాలకు పరిహారాలను వాస్తవ సాగుదారుకు నేరుగా ఇవ్వాలని, ప్రభుత్వ పథకాలను, సబ్సిడీలు, రాయితీలు కౌలు రైతుకు ఇవ్వాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే కౌలు రైతులు సంఘటితంగా పోరాడి హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు తాతా భాస్కర్‌రావు, రాష్ట్ర నాయకులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు, శీలం సత్యనారాయణరెడ్డి, అన్నవరపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## ఘనంగా రాహుల్‌గాంధి జన్మదిన వేడుకలు



*కల్లూరు, జూన్ 19, ప్రభాతవార్త*

కల్లూరు మట్టా యూత్ (యాసా శ్రీకాంత్ నేతృత్వంలో) కాంగ్రెస్ అగ్రనేత, ఎంపి రాహుల్‌గాంధి జన్మదిన వేడుకలను బుధవారం జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు గృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పసుమర్తి చందర్‌రావు చేత భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్‌గాంధిని ప్రధానమంత్రిని చేయడమే మా యూత్ లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా జై కాంగ్రెస్.. జై జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మైనార్టీ సెల్ షేక్ బాజి, సత్తుపల్లి డివిజన్ బిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఆళ్ళకుంట, వార్డు మెంబర్లు యూసుఫ్, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రాథమిక విద్యపై అంగన్‌వాడీలకు శిక్షణ



*కల్లూరు, జూన్ 19, ప్రభాతవార్త*

పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలపై కల్లూరు ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లకు 21 రోజుల పాటు బృందాల వారీగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఇంఛార్జి సిడిపిఓ మెహరున్నీసా బేగం తెలిపారు. భాషాభివృద్ధి, శారీరక అభివృద్ధి, శారీరక కండర అభివృద్ధి, సృజనాత్మక శిక్షణ, సాంఘీక భావోద్వేగ అభివృద్ధి, ఆటలు, పాటలు తదితర అంశాలపై శిక్షణా కార్యక్రమాలు ఈ 21 రోజుల పాటు బృందాల వారీగా వలు అంశాలపై అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ శిక్షకులు సుజాత, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, పోషణ అభియాన్ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొంది విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు ఘన స్వాగతం



*కల్లూరు, జూన్ 19, ప్రభాతవార్త*

పదోన్నతి పొంది విధుల్లో చేరిన కల్లూరు మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు బుధవారం కల్లూరు మండల విద్యాశాఖ కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అలాగే రిలీవ్ అయిన ఉపాధ్యాయులకు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పిఆర్‌టియు అధ్యక్ష కార్యదర్శులు పాకాల రమేష్, షేక్ చాంద్, యూటిఎఫ్ నాయకులు సతీష్, విజయకుమార్, రహీం, బీరవల్లి శ్రీనివాసరావు, వంగా రామారావు, బాలాజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌పి మెయిన్ కెనాల్ నుంచి పాలేరు పాతకాలువకు నీటి సరఫరా చేయాలి

### -రాష్ట్ర కాంగ్రెస్ నేత ప్రసాదరెడ్డికి రైతుల వినతి



నేలకొండపల్లి, జూన్ 19 (ప్రభాతవార్త):
ఎన్ఎస్‌పి మెయిన్ కెనాల్ నుంచి పాలేరు పాతకాలువకు నీటి సరఫరా చేయాలని చెన్నారం, మండ్రాజుపల్లి, కొత్తూరు, సుర్దేపల్లి, పైనంపల్లి, బోదులబండ, రామచంద్రాపురం గ్రామాలకు చెందిన రైతులు డిమాండ్ చేసారు. బుధవారం నేలకొండపల్లి మండలం లోని రాజేశ్వరపురం గ్రామం వద్దరాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు పొంగులేటి ప్రసాదరెడ్డిని పలువురు కాంగ్రెస్ నాయకులు, రైతులు కల్సి రైతుల సమస్యలను విన్నవించారు. ఈ మేరకు చర్యలు చేపట్టాలని వారు కోరారు. పాలేరు పాలకాలువకు నీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు ఆవేదన చెందారు. రాజేశ్వరపురం గ్రామం వద్ద మెయిన్ కెనాల్‌కు పాలేరు పాతకాలువను అనుసంధానం చేస్తూ పైపులు ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు తగిన న్యాయం జరుగుతుందని వారు చెప్పారు. దీని వలన ఎండాకాలంలో త్రాగునీరు, సాగునీరుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందని వారు చెప్పారు. కాలువలకు అనుసంధానం చేస్తూ ఓవర్ టన్నల్ కడితే పది గ్రామాల రైతులకు చెందిన ఆరు వేల ఎకరాల పంట భూములు ఎండిపోకుండా ఉంటాయని వారు చెప్పారు. గత ఇరవే ఏళ్ళుగా ఈ ప్రపోజల్ ఉన్నప్పటికి కార్యాచరణ దాల్చలేదని వారు అన్నారు. ఈ సందర్భంగా పొంగులేటి ప్రసాదరెడ్డి మాట్లాడుతూ పాలేరు రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా ప్రభుత్వం దృష్టి తీసుకు వెళ్తామని ఆయన చెప్పారు. సీతారామ ప్రాజెక్ట్ ద్వారా మున్నేరు నుంచి గ్రావిటి ద్వారా కూడా పాలేరు రిజర్వాయర్‌లో నీటి నిల్వ చేసుకునే సామర్ధ్యం ఉంటుందని ఆయన అన్నారు. రైతుల వినతిని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, రైతులు నెల్లూరి భద్రయ్య, వజ్జ శ్రీనివాసరావు, శాఖమూరి రమేష్, వెన్నపూసల సీతారాములు, వందనపు నాగేశ్వరరావు, మంకెన వెంకటేశ్వరరావు, మామిడి వెంకన్న, వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## మంత్రి పొంగులేటి పర్యటనను జయప్రదం చేయండి



నేలకొండపల్లి, జూన్ 19 (ప్రభాతవార్త):
ఈ నెల 20వ తేదీన రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేలకొండపల్లి మండలంలో జరుపనున్న పర్యటనను జయప్రదం చేయాలని నేలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకుడు వెన్నపూసల సీతారాములు పిలుపు నిచ్చారు. బుధవారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ ఉదయం 10గంటలకు నేలకొండపల్లి లోని శ్రీవాసవి భవన్ నందు భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగనున్న రైతు అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రసంగిస్తారని ఆయన చెప్పారు. అలాగే, ఉదయం గంటలు 10.30 నిమిషాలకు మూటాపురం, 11గంటలకు శంకరగిరితండా, 11.30నిమిషాలకు రాజేశ్వరపురం, మధ్యాహ్నం 12గంటలకు అమ్మగూడెం, మధ్యాహ్నం గంటలు 12.30 నిమిషాలకు కొర్లగూడెం, మధ్యాహ్నం 1గంటకు కోనాయిగూడెం, గంటలు 1.30నిమిషాలకు ఆరెగూడెం, మధ్యాహ్నం 2గంటలకు ఆచార్లగూడెం, 2.30 నిమిషాలకు బోదులబండ, 3గంటలకు మండ్రాజుపల్లి గ్రామాలలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటిస్తారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నులిపురుగుల నివారణతో ఆరోగ్యవంతమైన జీవితం

### -పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ వెల్లడి



నేలకొండపల్లి, జూన్ 19 (ప్రభాతవార్త):
చిన్నారులలో నులిపురుగుల నివారణ చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందించవచ్చునని, ఇందుకోసం చిన్నారుల తల్లిదండ్రులు బాధ్యతగా చెట్టాలని నేలకొండపల్లి నేలకొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్‌కుమార్ వెల్లడించారు. నేలకొండపల్లి మండలంలో 6477 మంది చిన్నారులకు నులిపురుగుల నివారణ మాత్రలను అందించడమే లక్ష్యంగా చేపట్టినట్లు ఆయన చెప్పారు. నులిపురుగుల నివారణ దినోత్సవంను పురస్కరించుకుని బుధవారం నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఏఎన్ఎంలు, ఆశ వర్కర్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ 1నుంచి 19 ఏళ్ళ చిన్నారుల వరకు నులిపురుగుల నివారణ మాత్రలను వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పంపిణీ చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పిహెచ్‌సి హెచ్ఇవోలు ఎస్.చంద్రశేఖర్‌రావు, బి.వీరన్న, పిహెచ్ఎన్ డి.తిరుమలమ్మ, సూపర్‌వైజర్స్ జే.ఏడుకొండలు, కే.తిరుపతమ్మ, పి.శ్రీలక్ష్మీ, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు అవగాహన సదస్సును విజయవంతం చేయండి



నేలకొండపల్లి, జూన్ 19 (ప్రభాతవార్త):
ఈ నెల 20వ తేదీ ఉదయం 9గంటలకు నేలకొండపల్లి లోని శ్రీవాసవి భవన్ నందు భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాస్, కార్యదర్శి తెల్లగొర్ల చిన్నలింగస్వామి వెల్లడించారు. బుధవారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, విశిష్ట అతిథిగా తుమ్మల నాగేశ్వరరావు, ఆత్మీయ అతిథులుగా జిల్లా వ్యవసాయ అధికారిణి ఎం.విజయనిర్మల, జిల్లా ఉద్యానవనం అధికారులు బి.రమణ, పి.అపర్ణ, జిల్లా మత్స్య సంచాలకులు కే.బి.ఆంజనేయస్వామి, జిల్లా పరిశ్రమలశాఖ జిఎం కే.అజయ్‌కుమార్, మధిర వ్యవసాయ పరిశోధనాకేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కే.రుక్మిణిదేవి, వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ టి.భరత్, అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జే.హేమంతకుమార్, వైరా కృషి విజ్ఞానకేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ టి.రవికుమార్, కీటక శాస్త్రవేత్త కే.నాగస్వాతి, కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర, నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి దేశబోయిన అరుణకుమారి, మధుకాన్ షుగర్స్ సిజిఎం యార్లగడ్డ కోటయ్య, డిజిఎం కేన్ ఆఫీసర్ కే.అప్పారావు పాల్గొని ప్రసంగిస్తారని వారు చెప్పారు. ఈ సదస్సులో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

### భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి
### పేదలకు పండ్లు పంపిణీ చేసిన ప్రజా ప్రతినిధులు




కామేపల్లి, జూన్ 19 (ప్రభాతవార్త):
కామేపల్లి మండలం కొత్తలింగాల క్రాస్ రోడ్డులో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు రాహుల్‌గాంధీ 54వ,జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.పేదలకు పండ్లు కూడా పంపిణీ చేశారు.ఈ వేడుకలో ముఖ్య అతిథిగా టీపీసీసీ జనరల్ సెక్రటరీ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి పాల్గొని ప్రసంగిస్తూ దేశంలో భారత్ జోడో యాత్ర చేపట్టి అనేక రాష్ట్రాలు పర్యటించి ప్రజల స్థితిగతు లు సమస్యలను తెలుసుకున్న మహా నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు.బీజేపీ ప్రభుత్వం దేశంలో కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతూ రాముడి పేరు చెప్పుకొని హిందువులను ఓట్లు అడుక్కుంటుందని పేర్కొన్నారు.జోడో యాత్ర ద్వారా అన్ని మతాల వారు అన్ని ప్రాంతాల వారు ఒకటేనని చాటిచెప్పారని,ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం రాహుల్‌గాంధీ ది అని అలాంటి కుటుంబం నుంచి వచ్చిన రాహుల్‌గాంధీని ప్రధానమంత్రి చేసే వరకు అందరూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, మాలోతు శంకర్ నాయక్, సొసైటీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, ధనియాకుల హన్మంతరావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవుళ్ళ రామకృష్ణ, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వరికోళ్ళు సైదులు, మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయబారపు కవిరాజు, మండల మహిళా అధ్యక్షురాలు దారావత్ అనురాధ, మాజీ ఎంపిపి మాలోత్ సరిరాంనాయక్,మండల నాయకులు, మాజీ సర్పంచులు, గ్రామ శాఖల అధ్యక్షులు, నాయకులు, యూత్ కాంగ్రెస్ శ్రేణులు విరివిగా పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

క్రైమ్ ఖమ్మం, జూన్ 19, (ప్రభాతవార్త):
రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి బుధవారం మృతిచెందాడు. పోలీసులు కథనం ప్రకారం ఖమ్మం నుండి కామేపల్లి వైపు వెళుతుండగా మార్గమధ్యలో రఘునాథపాలెం గ్రామం వద్ద డ్రైవర్ షెడ్యూల్ బ్రేక్ వేయడంతో హమాలీలు శంకర్, వెంకటేష్ ప్రమాదవశాత్తు కిందపడి బలమైన దెబ్బలు తగిలాయి. ఈ ప్రమాదంలో గాయపడిన శంకర్ చికిత్స పొందుతూ మరణించాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన టియూడబ్ల్యూజే రాష్ట్ర మహాసభలు

**ప్రారంభించిన సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**అమరవీరులకు సంతాపం తెలిపిన ప్రతినిధులు**

**టియూడబ్ల్యూజే పాట విడుదల**



**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 19, ప్రభాతవార్త:**

టియూడబ్ల్యూజే రాష్ట్ర తృతీయ మహాసభలు బుధవారం ఖమ్మంలోని ఉషాహరి కన్వెన్షన్‌లోని కామ్రేడ్ అమర్‌నాద్ ప్రాంగణంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ మహాసభలను రాష్ట్రరెవిన్యూ,హౌజింగ్, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జర్నలిస్టు అమరవీరులకు, ఇటీవల మృతి చెందిన ఈనాడు సంస్థల అధినేత రామోజీరావుకు ప్రతినిధులు సంతాపం తెలుపుతూ మౌనం పాటించారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్ అధ్యక్షతన జరిగిన సభలో టియూడబ్ల్యూజే గురించి రూపొందించిన పాటను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విడుదల చేశారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వ కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వంలో జర్నలిస్టులకు జరిగిన అన్యాయం అందరికి తెలిసిందేనన్నారు. అర్హులైన వారందరికి ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయాన్ని రూపొందిస్తాం దన్నారు. మీడియా ఆకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు వృత్తిపరమైన ప్రమాణాలు పాటిస్తూ సమాజ చైతన్యానికి పనిచేయాలన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆహ్వానం సంఘం అధ్యక్షులు డాక్టర్ కూరపాటి ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలకు ఖమ్మం అతిధ్యమివ్వడం సంతోషకరమని, జర్నలిస్టుల తమ సమస్యల పరిష్కారానికి కార్యచరణ రూపొందించుకుని ముందుకు పోవాలని కోరారు. ఇంకా మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, జెడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజు, ఐజేయు జాతీయ నాయకులు ఎస్ఎన్ సిన్హా, దేవులపల్లి అమర్ తదితరులు మాట్లాడారు. పలు రాష్ట్రాల నుండి వచ్చిన సౌహార్ధ ప్రతినిధులు ప్రసంగించారు. మహాసభలు ఉత్సాహబరితంగా సాగాయి. మధ్యాహ్నం ప్రతినిధుల సభ జరిగింది. సాయంత్రం పలు అంశాలపై తీర్మానాలు చేశారు.

**– నగరంలో జర్నలిస్టుల సందడి**

టియూడబ్ల్యూజే రాష్ట్ర మహాసభల సందర్భంగా 33జిల్లాల నుండి ప్రతినిధులు హాజరయ్యారు. వీరితో పాటు ప్రారంభ సభకు జిల్లా నలుమూలల నుండి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో నగరంలో సందడి నెలకొంది. ఎక్కడా చూసినా ప్లెక్సీలు, బ్యానర్లు కనబడడంతో మహాసభల గురించి ప్రత్యేక చర్చ జరిగింది.

**– నేటి ముగింపు సభకు ముఖ్య అతిధిగా డిప్యూటీ సీఎం**








నేడు జరగనున్న టియూడబ్ల్యూజే రాష్ట్ర మహాసభల ముగింపు సభకు రాష్ట్ర డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.ఈ ముగింపు సభలో ఆయనతో పాఉ మీడియా ఆకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐజేయూ జాతీయ రాష్ట్ర నాయకులు పాల్గొననున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

**రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ఖమ్మం, జూన్ 19, ప్రభాతవార్త:**

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ వైద్యాదికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ స్థానిక ప్రధాన ఆసుపత్రిని సందర్శించి జనరల్, శస్త్ర చికిత్స విభాగాలు, ప్రసూతి వార్డులలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను స్వయంగా రోగుల వద్దకు వెళ్లి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాతాశిశు కేంద్రంలోని కుటుంబ నియంత్రణ, ఎఎన్సి ఓపి, స్కానింగ్ గదులను పరిశీలించారు. ప్రతి రోజు ఎంత మంది వస్తున్నది ఏఏ సేవలు అందిస్తుంది అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి వార్డుల్లో బాలింతలను వైద్య సేవల గురించి బోజనం గురించి, సిబ్బంది పట్టింపు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చిన రోగుల సహాయకులతో ఆసుపత్రిలో సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగుల సహాయకులు సేవలు చాలా బాగున్నట్లు, వైద్యం మంచిగా అందుతున్నట్లు కలెక్టర్‌కు తెలిపారు. అనంతరం కలెక్టర్ ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల హాజరును అడిగి తెలుసుకున్నారు. కొత్తగా నమోదులు ఎన్ని అయినవి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల తల్లి దండ్రుల్లో ప్రభుత్వ పాఠశాల నమ్మకం కలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా ఆసుపత్రి పర్యవేక్షకులు డా.కిరణ్‌కుమార్, ఆర్ఎంఒ డా.అమర్‌సింగ్, డా.రాంబాబు, వైద్యాదికారులు, సిబ్బంది ఉన్నారు.

## కారుణ్య ఉద్యోగ నియామక పత్రాల అందజేత



**కొత్తగూడెం సింగరేణి, జూన్19 – ప్రభాతవార్త:**

వైద్యపరంగా ఉద్యోగానికి అనర్హత (మెడికల్ ఇన్వ్యాలిడేట్)ను పొందిన సింగరేణి ఉద్యోగుల వారసుకులకు కారుణ్య ఉద్యోగల నియామక పత్రాలను జీఎం (పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సీ బీఆర్.దీక్షితులు అందిచారు. బుధవారం సంస్థ ప్రధాన కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేట్‌లోని వివిధ డిపార్టుమెంట్‌లలో విధులు నిర్వహిస్తు మెడికల్ ఇన్వ్యాలిడేట్‌ను పొందిన ఉద్యోగుల వారసులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతు ఉద్యోగాలను పొందిన వారు క్రమశిక్షణతో విధులను నిర్వహించి, సంస్థ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు.నియామక పత్రాలను అందుకున్న ఆర్.విజయలక్ష్మి, బి.శ్రీనిధి, కే.దివ్యజ్యోతి,ఎండీ.ముబ్బషీర్‌లు తమకు అవకాశాన్ని కల్పించిన సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం (పర్సనల్) కే.శ్రీనివాసరావు, డీవైపీఎం సుశీల్‌కుమార్, సీనియర్ పీవో టి.శ్రీనివాసరావు, వెల్ఫేర్ పీఏ వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికడుతున్న జిల్లా పోలీసులు

**- పాల్వంచ, టేకులపల్లి పీఎస్‌ల పరిధిలో రూ.90 లక్షల విలువైన గంజాయి స్వాధీనం**

**- గంజాయి రవాణా చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు : జిల్లా ఎస్పీ**

**కొత్తగూడెం క్రైం, జూన్ 19 – ప్రభాతవార్త:**

గంజాయి అక్రమ రవాణాను నిరోధించేందుకు జిల్లాలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఒక ప్రకటనలో వెల్లడించారు. టాస్క్‌ఫోర్స్ పోలీసుల ప్రత్యేక నిఘాతో గంజాయి రవాణాను సమర్ధవంతంగా అడ్డుకోవడం జరుగుతుందని అన్నారు. బుధవారం జిల్లాలోని రెండు పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి రవాణా చేస్తున్న వారిని పట్టుకొని భారీగా గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. పాల్వంచ పట్టణంలోని జీసీసీ గోడౌన్ ఎదురుగా సాయంతనరం 4 గంటల సమయంలో పాల్వంచ రెండవ ఎస్సై రాఘవ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా ఒక మారుతి బలెనో కారులో తరలిస్తున్న 202 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. దీని విలువ సుమారు రూ.50.55 లక్షలు ఉంటుంది. ఈ గంజాయిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం డొంకరాయి అటవీ ప్రాంతం నుంచి వికారాబాద్ జిల్లాకు చెందిన మేగావత్ జైపాల్ వంద ప్యాకెట్ల నిషేదిత గంజాయిని కారులో తరలిస్తూ పోలీసులకు పట్టుబడ్డారు. టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకట్యాతండా వద్ద ఎస్సై సైదా రవూఫ్ తన సిబ్బందితో వాహన తనిఖీలు చేస్తుండగా ఒక మారుతి బ్రెజాలో కామారెడ్డి జిల్లాకు చెందిన ఇద్దరు వ్యక్తులు పెనుగొండ వెంకట రాజు, బోదాసు తిరుపతిలు 79 ప్యాకెట్లలో 158 కేజీల గంజాయిని ఒరిస్సా రాష్ట్రం మల్కాన్‌గిరి ప్రాంతం నుంచి మహారాష్ట్ర షోలాపూర్‌కు తరలిస్తుండగా పట్టుకున్నారు. దీని విలువ సుమారు రూ.39.50 లక్షలు ఉంటుంది. ఈ రెండు ఘటనలలో సుమారుగా రూ.90 లక్షలు ఉంటుందని, 360 కేజీల నిషేదిత గంజాయిని స్వాధీనం చేసుకొని రవాణాకు ఉపయోగించిన వాహనాలను సీజ్ చేసి వ్యక్తులను అరెస్టు చేసి జైలుకు పంపడం జరిగిందని అన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఏరియా జీఎం

**రుద్రంపూర్, జూన్ 19 – ప్రభాతవార్త:**



జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జితేష్ వి పాటిల్‌ను సింగరేణి కొత్తగూడెం ఏరియాజీఎం శాలెంరాజు బుధవారం కలెక్టరేట్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చాన్ని అందించారు. ఏరియాలోని బొగ్గు ఉత్పత్తి డిస్పాచ్, ఎన్విరాన్‌మెంట్, సేఫ్టీ గురించి వివరించి నూతన వీకేవోసీ ఉపరితల గని ప్రారంభం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీరమేష్, మధుకర్, సీనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ తావుర్యా నాయక్ పాల్గొన్నారు.